

TGTEL/25/A2394

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 02 | సంచిక: 341 | హైదరాబాద్ | మంగళవారం | 19-05-2026 | పేజీలు: 08


## బండి భగీరథ్ కేసు దర్యాప్తు ముమ్మరం

**సాక్షుల వాంగ్మూలాలు సేకరించిన పోలీసులు**
**పేట్ బషీరాబాద్ స్టేషన్‌లో నిందితుడి స్నేహితుల విచారణ**
**ఘటన జరిగిన రోజు పరిణామాలపై ఆరా**
**కీలక వివరాలను నమోదు చేసిన పోలీసులు**
**శనివారం రాత్రి నిందితుడి అరెస్ట్**
**చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న భగీరథ్**
**తాను ఏ తప్పూ చేయలేదంటూ విచారణలో వెల్లడి**
**పూర్తిస్థాయి నిజాలు రాబట్టేందుకు పోలీస్ కస్టడీకి కోరనున్నట్లు వెల్లడి**
**ఫామ్‌హౌస్‌లు, అపార్ట్‌మెంట్‌లలో సాంకేతిక ఆధారాల సేకరణ**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన చట్టవ్యతిరేక పోక్సో కేసులో సైబరాబాద్ పరిధిలోని పేట్ బషీరాబాద్ పోలీసులు తమ దర్యాప్తును అత్యంత వేగవంతం చేశారు. ఒక మైనర్ బాలికపై జరిగిన దారుణానికి సంబంధించి బాధితురాలి తల్లి ఇచ్చిన అధికారిక ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణను లోతుగా జరుపుతున్నారు. సదరు ఫిర్యాదులో ఘటన జరిగిన సమయంలో భగీరథ్‌తో పాటు ఉన్న కొందరు స్నేహితుల పేర్లను, అలాగే ఆ తర్వాత ఈ దారుణాన్ని బయటకు రాకుండా అణచివేసేందుకు, రాజీ కుదిర్చేందుకు తెరవెనుక ప్రయత్నించిన మరికొంత మంది ప్రముఖుల వివరాలను బాలిక తల్లి పోలీసులకు స్పష్టంగా వివరించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన దర్యాప్తు అధికారులు ..మిగతా 2లో



## బండి సంజయ్ తప్పు చేయలేదు


**బండి సంజయ్ ఎలాంటి తప్పుచేయలేదన్న రామచందర్ రావు**
**బండి సంజయ్, బీజేపీపై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శ**
**వ్యక్తిని, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం సరికాదన్న రామచందర్ రావు**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎలాంటి తప్పుచేయలేదని, కానీ ఆయనపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. బండి సంజయ్, బీజేపీపై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిని, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు.
బండి సంజయ్ పైనా, బీజేపీపైనా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బీఆర్ఎస్ రాష్ట్రమంతా పోస్టర్లు వేయించిందని విమర్శించారు. బండి సంజయ్ కుటుంబ సభ్యులు తప్పు చేస్తే న్యాయపరంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కానీ బండి సంజయ్‌ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ..మిగతా 2లో

# హైదరాబాద్ గ్రీన్ లంగ్స్‌కు సుప్రీం రక్షణ కవచం

**కేబీఆర్ పార్కు పరిధిలో చెట్ల నరికివేతపై అత్యున్నత న్యాయస్థానం స్టే**
**పార్కు పర్యావరణ పరిరక్షణపై సుప్రీంకోర్టు సంచలన మధ్యంతర ఉత్తర్వులు**
**ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోని 25-35 మీటర్ల లోపు ఒక్క చెట్టును కూడా ముట్టడానికి వీల్లేదని వెల్లడి**
**ఫ్లైఓవర్లు, మల్టీ లెవల్ పార్కింగ్ పనులకు బ్రేక్: తెలంగాణ ప్రభుత్వ ఉపశమన విజ్ఞప్తి తిరస్కరణ**
**నగరంలో ఉన్న సున్నితమైన అటవీ ప్రాంతాన్ని మౌలిక వసతుల పేరిట ధ్వంసం చేయలేరని వ్యాఖ్యలు**
**ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టు వల్ల బఫర్ జోన్ కుంచించుకుపోతోందంటూ కాజల్ మహేశ్వరి స్పెషల్ లీవ్ పిటిషన్**
**వన్యప్రాణి సంరక్షణ చట్టం పరిధిలోని జాతీయ వనానికి ముప్పు వాటిల్లితే కోలుకోవడం అసాధ్యమని హెచ్చరిక**
**గతంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన పర్యావరణ ప్రేమికులు**
**పందొమ్మిది వేల మంది అభ్యంతరాలను, ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టిన సర్కారుకు గట్టి ఎదురుదెబ్బ**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం తలపెట్టిన "యువజన మరియు క్రీడా వారోత్సవాలు" సోమవారం ఉదయం హైదరాబాద్ నగరంలోని చారిత్రాత్మక లాల్ బహదూర్ (ఎల్బీ) స్టేడియంలో అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. నగరంలోని ఎల్బీ స్టేడియం ..మిగతా 2లో

## తెలంగాణలో క్రీడా వారోత్సవాలు ప్రారంభం

### ఎల్బీ స్టేడియంలో '5కే వాకథాన్'ను ప్రారంభించిన మంత్రులు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్రీడా సంబరాలకు అంకురార్పణ
ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్‌లో మంత్రులు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా శ్రీకారం
క్రీడాకారులు, యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపిన మెగా జుంబా నృత్య ప్రదర్శనలు
క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రవాణా శాఖ మంత్రి పొన్నం ఆధ్వర్యంలో కార్యక్రమాల పర్యవేక్షణ
ఎల్బీ స్టేడియం నుండి అసెంబ్లీ మీదుగా ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన భారీ '5 కే వాకథాన్'
రెండు వేల మందికి పైగా యువ అథ్లెట్లు, క్రీడా ప్రేమికుల భాగస్వామ్యంతో కదంతొక్కిన హైదరాబాద్
ఎల్బీ ఇండోర్ స్టేడియంలో దివ్యాంగులు, మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేకంగా యోగా, ధ్యాన శిబిరాలు
నిత్య జీవితంలో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసమే ఏకైక మార్గమని మంత్రుల పిలుపు

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సమాజంలోని అన్ని వర్గాలను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ..మిగతా 2లో



## కొడంగల్‌లో ధాన్యం ధర్నా..

### విత్తనాల 'స్కామ్'పై సబిత ఆగ్రహం

**దౌలాబాద్‌లో బీఆర్ఎస్ భారీ రస్తారోకో**
**రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**
**కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ సమస్యల పరిష్కారంలో విఫలమైందని విమర్శ**
**వరి ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం**
**విత్తనాల పంపిణీలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపణ**
**పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్**
**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరిన సబితా ఇంద్రారెడ్డి**




# వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ఆదేశాలు
కరీంనగర్ కలెక్టరేట్‌లో మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష
జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యం
ఇప్పటికే వంద శాతం వడ్లు కేంద్రాలకు రాక
సేకరించిన ధాన్యానికి 63 శాతం మేర నిధులు
రూ.237.39 కోట్ల నిధులు బ్యాంకుల ద్వారా రైతుల ఖాతాల్లో జమ
రవాణా సమస్యల పరిష్కారానికి పోలీసు, రవాణా శాఖల ప్రత్యేక నిఘా
ఎక్కడి లారీలను అక్కడ వాడాలని ఆదేశం
రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యంపై అసంతృప్తి
అదనపు హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచన
లోకల్ హమాలీల వినియోగంతోనే సమస్యకు చెక్
బీహార్ కార్మికులపైనే ఆధారపడటం వల్లే ఇబ్బందులు
మహిళా సాధికారతకు ప్రాధాన్యం
ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు తప్పేందుకు ఐకేపీలకు ప్రోత్సాహం
భవిష్యత్తు అవసరాల కోసం సన్న బియ్యం సాగుపై అవగాహన



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పండించిన యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా రాబోయే వారం రోజుల్లోగా వంద శాతం పూర్తి చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా అధికార యంత్రాంగాన్ని, రైస్ మిల్లర్లను ఆదేశించారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ..మిగతా 3లో

## ఉత్తరప్రదేశ్‌లో వరుస రోడ్డు ప్రమాదాలు

**వేర్వేరు ఘటనల్లో 17 మంది దుర్మరణం**
**లఖీమ్‌పుర్ ఖీరీ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం**
**ట్రక్కును ఢీకొట్టిన టాటా మ్యాజిక్ వాహనం**
**పొట్టకూటి కోసం వెళ్తుండగా కాటేసిన కాలం**
**కూలీల జీవితాల్లో నిండిన తీరని చీకట్లు**
**నుజ్జునుజ్జు అయిన ప్రయాణికుల వ్యాన్**
**శిథిలాల నుండి మృతదేహాల వెలికితీత**
**ప్రమాద ఘటనపై యూపీ సీఎం యోగి దిగ్భ్రాంతి**
**అమేఠీలో ప్రయాణికుల బస్సులో చెలరేగిన మంటలు**
**డ్రైవర్, కండక్టర్ సమయస్ఫూర్తితో తప్పిన ముప్పు**
**బహ్రైచ్-నేపాల్ సరిహద్దు రహదారిపై కారు ప్రమాదం**
**షాజహాన్‌పూర్‌లో ఆటోరిక్షాను ఢీకొట్టిన ట్రక్**
**అక్కడికక్కడే ముగ్గురు అక్కడికక్కడే మృతి**
**రాష్ట్రవ్యాప్తంగా రక్తాసిక్తమైన రహదారులు**
**రవాణా నిబంధనలు,**
**భద్రతపై పెరుగుతున్న ఆందోళనలు**




**ఉత్తరప్రదేశ్, (ప్రజాక్షేత్రం):**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో గత ఇరవై నాలుగు గంటల వ్యవధిలో సంభవించిన వేర్వేరు ఘోర రహదారి ప్రమాదాలు భారీ ప్రాణనష్టాన్ని మిగిల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో జరిగిన నాలుగు వేర్వేరు దుర్ఘటనలలో మొత్తం 17 మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల పాలయ్యారు. వీటిలో అత్యంత ఘోరమైన ప్రమాదం లఖీమ్‌పుర్ ఖీరీ జిల్లాలో చోటుచేసుకుంది. సోమవారం ఉదయం పూట కూలి పనుల కోసం ప్రయాణికులతో వెళ్తున్న ఒక చిన్న వ్యాన్, వేగంగా వెళ్తున్న ట్రక్కును వెనుక ..మిగతా 3లో

# బండి సంజయ్ తప్పు చేయలేదు



**మొదటిపేజీ తరువాయి**

ప్రచారం చేయడమేమిటని ప్రశ్నించారు. బండి సంజయ్‌ని కేటీఆర్ లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు.
బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో మహిళలపై నేరాలు 67 శాతం పెరిగాయని ఆరోపించారు. మహిళలపై జరిగిన అత్యాచారానికి సంబంధించి కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ బాలిక కేసులో లేదా మద్యం కేసులో మహిళ జైలుకు వెళ్ళినప్పుడు లేదా తనను ఎమ్మెల్యే వేధిస్తున్నారని ఓ మహిళా సర్పంచ్ ఫిర్యాదు చేసినప్పుడు వారు రాజీనామా చేశారా అని నిలదీశారు.
ప్రజా సమస్యలపై పోరాటం చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా ఈకార్ రేసులో కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిశాయి కాబట్టే వారిని అరెస్టు చేయడం లేదని ఆరోపించారు.

# బండి భగీరథ్ కేసు దర్యాప్తును ముమ్మరం

**మొదటిపేజీ తరువాయి**

సోమవారం నాడు ఫిర్యాదులో పేర్కొన్న నిందితుడి స్నేహితులను, సహచరులను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సుదీర్ఘంగా విచారించారు. అసలు ఆ రోజటి ఉదంతం వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి, సంఘటన జరిగిన ప్రదేశంలో ఎవరెవరు ఉన్నారు, ఘటన తర్వాత ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి అనే పలు కీలకమైన అంశాలపై వారిని పదే పదే ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. అనంతరం వారి నుండి సేకరించిన కీలక సమాచారాన్ని, వారి వ్యక్తిగత వాంగ్మూలాలను చట్టబద్ధంగా రికార్డు చేసి కేసు డైరీలో పొందుపరిచారు.
ఈ హైప్రొఫైల్ కేసులో శాస్త్రీయ మరియు తిరుగులేని నిరూపణ ఆధారాలను సేకరించడంపైనే పోలీసులు ప్రస్తుతం తమ పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. శనివారం రాత్రి నాటకీయ పరిణామాల మధ్య నిందితుడైన బండి భగీరథ్‌ను అరెస్టు చేసిన పోలీసులు, అతడిని రహస్యంగా పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి దాదాపు రెండు గంటల పాటు ముమ్మరంగా ప్రశ్నించిన విషయం విదితమే. పోలీస్ విచారణ సమయంలో నిందితుడి నుండి కీలక వాంగ్మూలాన్ని సేకరించిన అధికారులు, ఆ వివరాలన్నింటినీ రిమాండ్ రిపోర్టులో స్పష్టంగా పొందుపరిచారు. కేసు నమోదైన వెంటనే పోలీసులకు దొరకకుండా ఎందుకు పరారయ్యారు, ఎక్కడెక్కడ ఆశ్రయం పొందారు అనే అంశాలపై ప్రధానంగా ప్రశ్నలు సంధించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే విచారణలో భాగంగా భగీరథ్ తన వద్ద ఉన్న కొన్ని వ్యక్తిగత ఆధారాలను మరియు డిజిటల్ డేటాను పోలీసులకు సమర్పిస్తూ, ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తాను ఎలాంటి తప్పూ చేయలేదని గట్టిగా వాదించినట్లు సమాచారం. అయినప్పటికీ బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదును, ప్రాథమిక వాంగ్మూలాన్ని బేస్ చేసుకుని పోలీసులు అతడిపై ప్రశ్నల వర్షం కురిపించారు. చివరగా బాధితురాలైన మైనర్ బాలిక చెప్పిన విషయాలతో నిందితుడి సమాధానాలను సరిపోల్చి చూశారు. అనంతరం చట్టప్రకారం అతడికి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి, రాత్రి వేళ న్యాయమూర్తి నివాసంలో హాజరుపరిచి కోర్టు ఆదేశాల మేరకు చర్లపల్లి కేంద్ర కారాగారానికి రిమాండ్ ఖైదీగా తరలించారు. ఈ కేసులో మరిన్ని లోతైన నిజాలను, కుట్ర కోణాలను వెలికితీసేందుకు భగీరథ్‌ను కొన్ని రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ మేడ్చల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి పోలీసులు సర్వం సిద్ధం చేస్తున్నారు.
ఈ కేసులో ఇప్పటికే మైనర్ బాధితురాలు, ఆమె తల్లి, మరియు ప్రధాన నిందితుడు భగీరథ్ ఇచ్చిన వేర్వేరు వాంగ్మూలాలు రికార్డుల్లో ఉన్నందున, ఇప్పుడు సాక్షులుగా విచారించిన స్నేహితులు చెప్పే విషయాలు న్యాయస్థానంలో అత్యంత కీలకం కానున్నాయి. వీరంతా చెప్పిన పచ్చి నిజాలతో పాటు పోలీసులు సాంకేతికంగా, శాస్త్రీయంగా ఇతర రూపాల్లోనూ బలమైన సాక్ష్యాలను సేకరిస్తున్నారు. నిందితులు తిరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొయినాబాద్ పరిధిలోని రెండు విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లతో పాటు నానక్‌రాంగూడ ప్రాంతంలోని ఒక ప్రముఖ సర్వీస్ అపార్ట్‌మెంట్‌ను పోలీసులు ఇప్పటికే జల్లెడ పట్టి అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజీలను, విజిటర్స్ రిజిస్టర్లను మరియు ఇతర కీలక డిజిటల్ ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. అంతకుముందు మే 16వ తేదీ ఉదయం నిందితుడు దేశం విడిచి పారిపోకుండా పోలీసులు విమానాశ్రయాలకు లుకౌట్ నోటీసులు జారీ చేయడమే కాకుండా, అతడిని పట్టుకోవడానికి 5 ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అధికారిక నివాసానికి సైతం వెళ్లి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ నాటకీయ పరిణామాల నేపథ్యంలో బండి సంజయ్ స్వయంగా సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా తన కుమారుడిని తానే స్వయంగా పోలీసులకు అప్పగించానని రాత్రి 8 గంటల ప్రాంతంలో ప్రకటించారు. ఆ ప్రకటన వచ్చిన కొద్దిసేపటికే భగీరథ్‌ను అధికారికంగా అరెస్టు చేసినట్లు సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులు మీడియాకు వెల్లడించారు.
ఏది ఏమైనప్పటికీ ఈ మొత్తం పోక్సో కేసులో భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 183 ప్రకారం మేడ్చల్ కోర్టు న్యాయమూర్తి సమక్షంలో మైనర్ బాలిక నేరుగా ఇచ్చిన రహస్య వాంగ్మూలమే అత్యంత ప్రాణాధారంగా మారనుంది. శనివారం ఉదయం పూట మహిళా పోలీసుల రక్షణ నడుమ బాధితురాలిని కోర్టుకు తీసుకెళ్లిన అధికారులు, అక్కడ న్యాయమూర్తి ముందు ఆమె స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. సాధారణంగా పోక్సో చట్టం కింద నమోదయ్యే కేసుల్లో న్యాయమూర్తి స్వయంగా నమోదు చేసే బాధితురాలి వాంగ్మూలానికి న్యాయవ్యవస్థలో అత్యధిక ప్రాధాన్యత, విలువ ఉంటాయి. పోలీసుల దర్యాప్తు ప్రక్రియ మరియు కోర్టులో నడిచే ట్రయల్ అంతా కూడా ముమ్ముందు ఈ వాంగ్మూలం చుట్టూనే తిరుగుతుంది. న్యాయ నిబంధనల ప్రకారం ఈ సున్నితమైన వాంగ్మూలాన్ని అధికారులు ప్రత్యేక వీడియో రికార్డింగ్ ద్వారా డిజిటల్ రూపంలో అత్యంత భద్రంగా భద్రపరుస్తారు. భవిష్యత్తులో కోర్టు విచారణ సమయంలో బాధితురాలు పదే పదే న్యాయస్థానానికి హాజరై మానసిక క్షోభకు గురికావాల్సిన అవసరం లేకుండా, ఈ రికార్డెడ్ వాంగ్మూలాన్నే ప్రధాన సాక్ష్యంగా కోర్టు పరిగణిస్తుంది. ఇప్పటికే ఫిర్యాదుదారు అయిన బాలిక తల్లి వాంగ్మూలాన్ని కూడా పోలీసులు మేజిస్ట్రేట్ ముందు రికార్డు చేసినందున, ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేసేందుకు చట్టపరంగా అన్ని అడుగులు పడుతున్నాయని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.




# హైదరాబాద్ 'గ్రీన్ లంగ్స్'కు సుప్రీం రక్షణ కవచం



**మొదటిపేజీ తరువాయి**

టెన్నిస్ కాంప్లెక్స్ వేదికగా ఉదయం 6 గంటలకే ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలకు రాష్ట్ర గౌరవ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ ప్రతిష్టాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌లతో పాటు పలువురు ఉన్నతాధికారులు మరియు క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు. వారోత్సవాల ప్రారంభ సూచికగా స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'మెగా జుంబాస ఫిట్‌నెస్ కార్యక్రమం అక్కడికి చేరిన వేలాది మందిని విశేషంగా ఆకట్టుకుంది. వేగవంతమైన సంగీత వాయిద్యాల నడుమ సాగిన ఈ జుంబా నృత్య ప్రదర్శనలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ స్వయంగా పాల్గొని యువ క్రీడాకారులతో కలిసి అడుగులు వేస్తూ వారిలో సరికొత్త జోష్ నింపడం విశేషం.
జుంబా ప్రదర్శన అనంతరం క్రీడాకారుల్లో శారీరక శ్రమ మరియు ఫిట్‌నెస్ పట్ల అవగాహన కల్పించేందుకు నిర్వహించిన భారీ '5 కే వాకథాన్స కార్యక్రమాన్ని మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ కలిసి జెండా ఊపి ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ నడక సాగుతున్నంత సేపూ క్రీడాకారుల జయజయ ధ్వానాలతో హైదరాబాద్ నడిబొడ్డు మార్మోగిపోయింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన దాదాపు 2,000 మందికి పైగా యువ క్రీడాకారులు, అథ్లెట్లు, విద్యార్థులు ఈ వాకథాన్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ నుండి ప్రారంభమైన ఈ సుదీర్ఘ నడక యాత్ర బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ మీదుగా సాగి, ఆపై సుందరమైన ట్యాంక్ బండ్ రహదారిని తాకుతూ, చారిత్రాత్మక అంబేద్కర్ మహావిగ్రహం పరిసరాల గుండా ముందుకు సాగింది. అక్కడ నుండి బూర్గుల రామకృష్ణారావు భవనం, ఈగల్ సర్కిల్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం మరియు అసెంబ్లీ కంట్రోల్ రూమ్ మీదుగా ప్రయాణిస్తూ, చివరకు ఎల్బీ ఇండోర్ స్టేడియం ప్రాంగణానికి చేరుకోవడంతో ఈ భారీ వాకథాన్ విజయవంతంగా ముగిసింది. రోడ్ల వెంట నడుస్తున్న క్రీడాకారులను ఉద్దేశించి మంత్రులు మాట్లాడుతూ, యువత తమ రోజువారీ జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని, అప్పుడే ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణానికి పునాది పడుతుందని ఆకాంక్షించారు.
వాకథాన్ ముగిసిన తర్వాత ఎల్బీ ఇండోర్ స్టేడియం లోపల సమాజంలోని భిన్న వర్గాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యోగా మరియు మెడిటేషన్ (ధ్యానం) శిబిరాలు ప్రారంభమయ్యాయి. సమాజంలో వెనుకబడిన లేదా ప్రత్యేక శ్రద్ధ అవసరమైన దివ్యాంగులు, మహిళలు మరియు సీనియర్ సిటిజన్ల (వృద్ధుల) శారీరక, మానసిక ఉల్లాసం కోసం ఈ ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ ప్రశాంతమైన ధ్యాన కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా పాల్గొని, యోగాసనాలు వేస్తూ అందరినీ ప్రేరేపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటి యాంత్రిక మరియు ఒత్తిడితో కూడిన జీవన విధానంలో మానసిక ప్రశాంతతను దక్కించుకోవడానికి, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి యోగా మరియు నిరంతర ధ్యానం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉదయం పూట కొంత సమయాన్ని తమ ఆరోగ్యం కోసం కేటాయించాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడా వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క యువకుడు, క్రీడా ప్రేమికుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు సాగనున్న ఈ సంబరాల్లో భాగంగా జిల్లాల వారీగా విభిన్న క్రీడా పోటీలను, యువజన సదస్సులను విస్తృతంగా నిర్వహించనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

# తెలంగాణలో క్రీడా వారోత్సవాలు ప్రారంభం



**మొదటిపేజీ తరువాయి**

పెంపొందించడానికి ప్రభుత్వం తలపెట్టిన "యువజన మరియు క్రీడా వారోత్సవాలు" సోమవారం ఉదయం హైదరాబాద్ నగరంలోని చారిత్రాత్మక లాల్ బహదూర్ (ఎల్బీ) స్టేడియంలో అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. నగరంలోని ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ వేదికగా ఉదయం 6 గంటలకే ప్రారంభమైన ఈ క్రీడా సంబరాలకు రాష్ట్ర గౌరవ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అధికారికంగా శ్రీకారం చుట్టారు. ఈ ప్రతిష్టాత్మక ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్‌లతో పాటు పలువురు ఉన్నతాధికారులు మరియు క్రీడా ప్రముఖులు పాల్గొన్నారు. వారోత్సవాల ప్రారంభ సూచికగా స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'మెగా జుంబాస ఫిట్‌నెస్ కార్యక్రమం అక్కడికి చేరిన వేలాది మందిని విశేషంగా ఆకట్టుకుంది. వేగవంతమైన సంగీత వాయిద్యాల నడుమ సాగిన ఈ జుంబా నృత్య ప్రదర్శనలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ స్వయంగా పాల్గొని యువ క్రీడాకారులతో కలిసి అడుగులు వేస్తూ వారిలో సరికొత్త జోష్ నింపడం విశేషం.
జుంబా ప్రదర్శన అనంతరం క్రీడాకారుల్లో శారీరక శ్రమ మరియు ఫిట్‌నెస్ పట్ల అవగాహన కల్పించేందుకు నిర్వహించిన భారీ '5 కే వాకథాన్స కార్యక్రమాన్ని మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ కలిసి జెండా ఊపి ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ నడక సాగుతున్నంత సేపూ క్రీడాకారుల జయజయ ధ్వానాలతో హైదరాబాద్ నడిబొడ్డు మార్మోగిపోయింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన దాదాపు 2,000 మందికి పైగా యువ క్రీడాకారులు, అథ్లెట్లు, విద్యార్థులు ఈ వాకథాన్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ నుండి ప్రారంభమైన ఈ సుదీర్ఘ నడక యాత్ర బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్ మీదుగా సాగి, ఆపై సుందరమైన ట్యాంక్ బండ్ రహదారిని తాకుతూ, చారిత్రాత్మక అంబేద్కర్ మహావిగ్రహం పరిసరాల గుండా ముందుకు సాగింది. అక్కడ నుండి బూర్గుల రామకృష్ణారావు భవనం, ఈగల్ సర్కిల్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యాలయం మరియు అసెంబ్లీ కంట్రోల్ రూమ్ మీదుగా ప్రయాణిస్తూ, చివరకు ఎల్బీ ఇండోర్ స్టేడియం ప్రాంగణానికి చేరుకోవడంతో ఈ భారీ వాకథాన్ విజయవంతంగా ముగిసింది. రోడ్ల వెంట నడుస్తున్న క్రీడాకారులను ఉద్దేశించి మంత్రులు మాట్లాడుతూ, యువత తమ రోజువారీ జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని, అప్పుడే ఆరోగ్యకరమైన తెలంగాణ నిర్మాణానికి పునాది పడుతుందని ఆకాంక్షించారు.
వాకథాన్ ముగిసిన తర్వాత ఎల్బీ ఇండోర్ స్టేడియం లోపల సమాజంలోని భిన్న వర్గాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యోగా మరియు మెడిటేషన్ (ధ్యానం) శిబిరాలు ప్రారంభమయ్యాయి. సమాజంలో వెనుకబడిన లేదా ప్రత్యేక శ్రద్ధ అవసరమైన దివ్యాంగులు, మహిళలు మరియు సీనియర్ సిటిజన్ల (వృద్ధుల) శారీరక, మానసిక ఉల్లాసం కోసం ఈ ఉచిత శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. ఈ ప్రశాంతమైన ధ్యాన కార్యక్రమంలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్వయంగా పాల్గొని, యోగాసనాలు వేస్తూ అందరినీ ప్రేరేపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేటి యాంత్రిక మరియు ఒత్తిడితో కూడిన జీవన విధానంలో మానసిక ప్రశాంతతను దక్కించుకోవడానికి, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి యోగా మరియు నిరంతర ధ్యానం ఎంతో అవసరమని నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ ఉదయం పూట కొంత సమయాన్ని తమ ఆరోగ్యం కోసం కేటాయించాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ క్రీడా వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క యువకుడు, క్రీడా ప్రేమికుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వారం రోజుల పాటు సాగనున్న ఈ సంబరాల్లో భాగంగా జిల్లాల వారీగా విభిన్న క్రీడా పోటీలను, యువజన సదస్సులను విస్తృతంగా నిర్వహించనున్నట్లు అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

# బైక్ ను ఢీ కొట్టిన లారీ

- **మహిళ మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు**
- **బాన్సువాడ ఆసుపత్రికి తరలింపు.**

**పెద్ద కొడప్‌గల్ మే18(ప్రజాక్షేత్రం):**

పెద్ద కొడప్‌గల్ మండలంలోని బేగంపూర్ ఎక్స్ రోడ్డుపై సోమవారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బిచ్కుంద మండలం పెద్ద దడ్డి గ్రామానికి చెందిన మస్తాన్, రేష్మ, మహీన్ ముగ్గురు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో రేష్మ (40) అనే మహిళ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు మస్తాన్,మహిన్ తీవ్రంగా గాయపడటంతో స్థానికులు వెంటనే స్పందించి వారిని చికిత్స నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంతో కొంతసేపు రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.





# కొడంగల్‌లో 'ధాన్యం' ధర్నా..

- **విత్తనాల 'స్కామ్' పై సబిత ఆగ్రహం**
- **దౌలాబాద్‌లో బీఆర్ఎస్ భారీ రస్తారోకో**
- **రైతు సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు**
- **కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగ సమస్యల పరిష్కారంలో విఫలమైందని విమర్శ**
- **వరి ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం**
- **బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరిన సబితా ఇంద్రారెడ్డి**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

రైతాంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సబితా ఇంద్రారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో వరి ధాన్యం తక్షణమే కొనుగోలు చేయాలని, వేరుశనగ విత్తనాల పంపిణీలో జరిగిన భారీ కుంభకోణం పై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ రోడ్డు పక్కన, రహదారి పై ధర్నా (రస్తారోకో) నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శోభప్రద్ పటేల్ లతో కలిసి ఆమె ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు పై బైఠాయించిన నేతలు, రైతులతో కలిసి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో దౌల్తాబాద్‌ను హోరెత్తించారు.

**సీఎం నియోజకవర్గంలోనే ఈ దుస్థితా ?**

ధర్నానుద్దేశించి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ పరిధి ప్రాంతమని, ఇక్కడే రైతుల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే రాష్ట్రంలో మిగతా జిల్లాల దుస్థితిని అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు క్వింటా వరికి రూ. 500 బోనస్ ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, ఇప్పుడు కనీస మద్దతు ధర కూడా ఇవ్వకుండా రైతులను వంచిస్తోందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో వారాల తరబడి రైతులు ధాన్యం కుప్పల వద్ద తిండి తిప్పలు లేక కాపలా కాస్తున్నారని, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు, కొందరు అధికారులు కుమ్మక్కై తాలు, తరుగు పేరుతో క్వింటాకు 5 నుండి 10 కిలోల వరకు కటింగ్ పెడుతూ రైతుల కష్టాన్ని నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు.

**వేరుశనగ విత్తనాల స్కామ్ పై విచారణ జరపాలి..**

ఈ ప్రాంతంలో వరి కొనుగోళ్ల వైఫల్యంతో పాటు వేరుశనగ విత్తనాల పంపిణీలో పెద్ద ఎత్తున స్కామ్ జరిగిందని సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. సబ్సిడీపై అర్హులైన పేద రైతులకు అందాల్సిన నాణ్యమైన వేరుశనగ విత్తనాలను పక్కదారి పట్టించి, దళారుల పరం చేశారని మండిపడ్డారు. నాసిరకం విత్తనాలను అంటగడుతూ, సబ్సిడీ నిధులను స్వాహా చేసిన అధికార పార్టీ నేతలు, అధికారుల పై తక్షణమే సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**గింజా కొనేవరకు పోరాటం ఆపబోం : నరేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి**

మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో బార్దాన్ సంచులు, లారీల కొరతను సాకుగా చూపిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. దౌల్తాబాద్ మండలంలోని ప్రతి కేంద్రం నుంచి యుద్ధప్రాతిపదికన ధాన్యం సేకరించి, రైతులకు రావాల్సిన బకాయిలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే కొడంగల్ నుంచే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

- **పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి**
- **కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి,మే 18 (ప్రజాక్షేత్రం):**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్ ఖీమ్యా నాయక్,జెడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి ప్రజల నుంచి అర్జీలు,వినతిపత్రాలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం పంపించడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు.తమ శాఖ పరిధిలోకి రాని అంశాలను సంబంధిత శాఖలకు లేఖ ద్వారా పంపించాలని తెలిపారు. పరిష్కరించలేని అంశాలైతే పై అధికారులకు నివేదించాలన్నారు. ఏ నిబంధనల ప్రకారం పరిష్కారం సాధ్యం కాదో ఫిర్యాదుదారులకు స్పష్టంగా తెలియజేయాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దని సూచించారు.

పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.సీఎం,జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన పెండింగ్ అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు.నేటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 40 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తరప్రదేశ్‌లో వరుస రోడ్డు ప్రమాదాలు

**మొదటిపేజీ తరువాయి**

నుండి బలంగా ఢీకొనడంతో 10 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, అత్యవసర రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను కాపాడి సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను స్వాధీనం చేసుకుని తదుపరి ప్రక్రియ నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ వరుస ప్రమాదాల వార్త తెలుసుకున్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు తన గాఢ సానుభూతిని ప్రకటించారు.

లఖీమ్‌పూర్ ఖీరీ పోలీసు అధికారులు అందించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, జిల్లాలోని ఊంచ్ గ్రామం సమీపంలో గల సిసైయా జాతీయ రహదారిపై సోమవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఈ భీకర ప్రమాదం సంభవించింది. ఒక టాటా మ్యాజిక్ ప్రయాణికుల వాహనంలో డ్రైవర్‌తో పాటు సుమారు 12 మందికి పైగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. వీరంతా రోజువారీ కూలి పనుల నిమిత్తం లఖీమ్‌పూర్ ఖీరీ పట్టణ ప్రాంతానికి వెళ్తున్నట్లు సమాచారం. ప్రయాణికులలో ఎనిమిది మంది పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ప్రయాణంలో ఉండగా ఒక్కసారిగా వాహనం డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో, టాటా మ్యాజిక్ వాహనం ముందు వెళ్తున్న పెద్ద ట్రక్కును అత్యంత వేగంగా వెనుక వైపు నుండి ఢీకొట్టింది. ఢీకొట్టిన వేగానికి ఆ చిన్న వ్యాన్ పూర్తిగా నలిగిపోయి నుజ్జునుజ్జు అయింది. వాహనం శిథిలాల మధ్య ప్రయాణికులు ఇరుక్కుపోయి ఆర్తనాదాలు చేయడంతో, ఆ శబ్దాలు విన్న చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హైవేపైకి పరుగెత్తుకుంటూ వచ్చారు.

ఈ ప్రమాద స్థలంలో దృశ్యాలు అత్యంత హృదయవిదారకంగా మారాయి. వాహనం లోపలి భాగం పూర్తిగా ధ్వంసం కావడంతో, మృతదేహాలను మరియు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న వారిని బయటకు తీయడం స్థానికులకు, పోలీసులకు కత్తిమీద సాములా మారింది. గ్యాస్ కట్టర్లు, ఇతర ఇనుప పరికరాల సహాయంతో వాహన భాగాలను కట్ చేసి, అత్యంత క్లిష్టమైన పరిస్థితుల మధ్య మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘోర దాటికి తొమ్మిది మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న మరో ఐదుగురిని పోలీసులు సమీపంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ మరొకరు మరణించడంతో మొత్తం మృతుల సంఖ్య పదికి చేరింది. మిగిలిన నలుగురు బాధితుల పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. మరణించిన వారంతా రోజువారీ శ్రామికులు కావడంతో ఆయా గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుల పూర్తి వివరాలను సేకరించేందుకు పోలీసులు ప్రస్తుతం ప్రయత్నిస్తున్నారు.

ఈ ఘోర ప్రమాదంపై లఖ్నో నుంచి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తక్షణమే స్పందించారు. జిల్లా యంత్రాంగం, పోలీసు ఉన్నతాధికారులు సంఘటనా స్థలంలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ప్రభుత్వ ఖర్చులతో అత్యుత్తమ మరియు ఉచిత వైద్య సేవలు అందించాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేస్తూ, రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చింది. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని లఖీమ్‌పూర్ ఖీరీ జిల్లా కలెక్టర్, ఎస్పీలను ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఇదిలా ఉండగా, ఉత్తరప్రదేశ్‌లోని అమేఠీ జిల్లాలో సోమవారం ఉదయం ప్రయాణికులతో వెళ్తున్న ఒక ప్రైవేట్ బస్సులో ఒక్కసారిగా అగ్నిప్రమాదం సంభవించినప్పటికీ, కేవలం డ్రైవర్, కండక్టర్ల అప్రమత్తత మరియు సమయస్ఫూర్తి వల్ల ఒక భారీ ప్రాణనష్టం తృటిలో తప్పింది. సుమారు 35 మంది ప్రయాణికులతో ఈ బస్సు ప్రయాగ్‌రాజ్ ఫైజాబాద్ జాతీయ రహదారి గుండా ప్రయాణిస్తోంది. దుర్గాపూర్ మార్కెట్ ప్రాంతానికి చేరుకోగానే బస్సు ఇంజిన్ క్యాబిన్ నుండి దట్టమైన పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించాడు. ప్రమాదాన్ని ముందే ఊహించిన అతడు వెంటనే బస్సును రోడ్డు పక్కన సురక్షితంగా ఆపి, ప్రయాణికులను అలర్ట్ చేశాడు. కండక్టర్ తక్షణమే బస్సు అత్యవసర తలుపులు తెరిచి, ప్రయాణికులందరినీ సామాన్లతో సహా కిందకు దించేశాడు. ప్రయాణికులు కిందకు దిగిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించి, వాహనం పూర్తిగా అస్థిపంజరంగా మారిపోయింది. ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

మరోవైపు, ఆదివారం రాత్రి వేళ బహ్రైచ్‌నేపాల్ అంతర్జాతీయ రహదారిపై జరిగిన మరొక ఘోర ప్రమాదంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. బహ్రైచ్ నగరానికి చెందిన ఆరుగురు స్నేహితులు ఒక కారులో ప్రయాణిస్తుండగా, ఎదురుగా అతివేగంగా వస్తున్న ఒక కంబైన్ హార్వెస్టర్ (పంట కోసే భారీ యంత్రం) వీరి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు రోడ్డు పక్కన ఉన్న లోతైన అగాధంలోకి పడిపోయింది. కారులో ఉన్న నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మరణించగా, మరో ఇద్దరు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే హార్వెస్టర్ డ్రైవర్ వాహనాన్ని వదిలిపెట్టి చీకట్లోకి పారిపోయాడని, అతడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు గాలిస్తున్నాయని బహ్రైచ్ పోలీసులు వెల్లడించారు.

ఇదే సిరీస్‌లో, షాజహాన్‌పూర్ జిల్లాలోని కాంత్ పట్టణం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన మరో రహదారి ప్రమాదంలో ఒక మహిళ సహా ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. జలాలాబాద్ రహదారి గుండా ప్రయాణికులతో వెళ్తున్న ఒక ఆటోరిక్షాను ఎదురుగా వస్తున్న ఒక భారీ వేగవంతమైన ట్రక్కు నిర్లక్ష్యంగా ఢీకొట్టింది. ఆటోరిక్షాను ట్రక్కు చాలా దూరం ఈడ్చుకెళ్లడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే నలిగిపోయి మరణించారు. ఆటోలో ఉన్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ వరుస రోడ్డు ప్రమాదాలు ఉత్తరప్రదేశ్‌లో వాహనాల వేగ నియంత్రణ, రహదారి భద్రతా నియమాల అమలుపై పలు ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి. రవాణా శాఖ అధికారులు హైవేలపై నిఘా పెంచాలని, అతివేగంగా నడిపే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### వీఆర్ఏ వారసుల ఉద్యోగాల విషయంలో

## ప్రభుత్వం దయ చూపాలి

- **జీఓ 81,85 అమలు చేసి వీఆర్ఏ వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి**
- **పెద్దేముల్ తహసీల్దార్‌కు వీఆర్ఏ వారసుల వినతిపత్రం**

**పెద్దేముల్,మే 18 (ప్రజాక్షేత్రం):**

జీఓ నెం.81,85 ప్రకారం మిగిలిపోయిన వీఆర్ఏ వారసులకు తక్షణమే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ పెద్దేముల్ మండలానికి చెందిన విఆర్ఎ వారసులు సోమవారం మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 9న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అప్పటి ప్రభుత్వం విఆర్ఎలకు పేస్కేల్‌తో పాటు వారి వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు.ఆ హామీల అమలుకోసం రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎలు సుమారు 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె చేపట్టారని తెలిపారు. అనంతరం ప్రభుత్వంతో జరిగిన చర్చల ఫలితంగా 2023 జూలైలో జీఓ నెం.81, 85లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది విఆర్ఎల్లో విద్యార్హతల ఆధారంగా డిగ్రీ పూర్తిచేసిన వారిని జూనియర్ అసిస్టెంట్లుగా,ఇంటర్ చదివిన వారిని రికార్డ్ అసిస్టెంట్లుగా,పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేట్లుగా రెవెన్యూ శాఖతో పాటు మున్సిపల్, ఇరిగేషన్,మిషన్ భగీరథ,విద్య, వైద్య తదితర శాఖల్లో ఖాళీ పోస్టుల్లో సర్దుబాటు చేశారని తెలిపారు.అయితే ఇంకా 3,797 మంది విఆర్ఎ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా ప్రభుత్వం 3 సంవత్సరాలుగా కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.జీఓలు వచ్చిన తర్వాత ఉద్యోగాలు వస్తాయనే నమ్మకంతో అనేక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని పేర్కొన్నారు.కొందరు తండ్రి ఉద్యోగం కోసం కుటుంబ భూములను అన్నదమ్ములకు రాసిచ్చారని,మరికొందరు అప్పులు చేసి లక్షల రూపాయలు వాటాలుగా చెల్లించారని తెలిపారు.ఉద్యోగాలు రాక అప్పులపై వడ్డీలు పెరిగి కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మానసిక ఒత్తిడిని తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా 35 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని,555 మందికి పైగా విఆర్ఎలు మరణించారని,మరెందరో అనారోగ్యాలతో బాధపడుతున్నారని తెలిపారు.పలుమార్లు ముఖ్యమంత్రి,మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,రెవెన్యూ అధికారులను కలిసి సమస్యలు వివరించినప్పటికీ ఎలాంటి సానుకూల స్పందన లభించలేదని విమర్శించారు. ఇప్పటికీ రెవెన్యూ శాఖకు సంబంధించిన అనేక పనులను మిగిలిన విఆర్ఎలే నిర్వహిస్తున్నారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన లక్షలాది దరఖాస్తుల పరిశీలనలో కూడా తమ పాత్ర కీలకమని పేర్కొన్నారు. అనారోగ్యంతో ఉన్న తండ్రుల స్థానంలో కొంతమంది వారసులు పదేళ్లకు పైగా విఆర్ఎలుగా విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు.

విఆర్ఎ వారసులకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా చదువుకున్న యువత రెవెన్యూ వ్యవస్థలోకి వస్తారని,ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారం లేకుండానే రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మిగిలిపోయిన 3,797 కుటుంబాలు ఎక్కువగా దళిత, బలహీన వర్గాలకు చెందినవేనని, వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కావున జీఓ నెం.81,85 ప్రకారం మిగిలిన విఆర్ఎ వారసులకు తక్షణమే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ చేసి కుటుంబాలను ఆదుకోవాలని విఆర్ఎ వారసులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం పెద్దేముల్ మండలానికి చెందిన వీఆర్ఏ వారసులు టి.జనార్ధన్, ఎన్.వెంకటయ్య,టి.వెంకటయ్య ఇస్మాయిలప్ప, హనుమంతు, ఆర్.వెంకటయ్య,మానెమ్మ బాలప్ప,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.




# వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

ధాన్యం కొనుగోళ్లు, రవాణా, అన్‌లోడింగ్ ప్రక్రియపై అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్, లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, మిల్లుల వద్ద లారీలు రోజు తరబడి వేచి ఉండకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. నాలుగు రోజుల క్రితమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ధాన్యం సేకరణపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, ఆ దిశగా మొత్తం ప్రభుత్వ వ్యవస్థ అంతా సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పనిచేస్తోందని తెలిపారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఈ సీజన్‌లో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా, అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసిన 314 కొనుగోలు కేంద్రాలకు ఇప్పటికే 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుండి వచ్చి చేరిందని, జిల్లాకు నిర్దేశించిన ఈ లక్ష్యాన్ని వంద శాతం విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నొక్కి చెప్పారు.

జిల్లాలో ఇప్పటివరకు 1.58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, మిగిలి ఉన్న మరో 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణను రాబోయే వారం రోజుల్లో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. రైతులు పండించిన పంటకు సకాలంలో డబ్బులు చెల్లించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందులో భాగంగానే జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన ధాన్యానికి సంబంధించి 63 శాతం మేర, అంటే సుమారు రూ. 237.39 కోట్ల నిధులను నేరుగా బ్యాంకుల ద్వారా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తమ పంటను అమ్ముకోవడానికి రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి రాకూడదని, వడ్ల రాకకు అనుగుణంగా లారీల సంఖ్యను భారీగా పెంచాలని లారీ అసోసియేషన్ ప్రతినిధులను కోరారు. కొన్ని కొనుగోలు కేంద్రాలలో మరియు రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత తీవ్రంగా ఉండటం వల్లే రవాణా ప్రక్రియ మందగిస్తోందని, తగినంత మంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కొన్ని సహకార సంఘాల సెంటర్లలో సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని గుర్తిస్తూ, మహిళా సాధికారతను ప్రోత్సహించే విధంగా ఐకేపీ ఆధ్వర్యంలోని మహిళా సంఘాల సెంటర్లను ఎక్కువగా రంగంలోకి దించితే కొనుగోళ్లు వేగంగా సాగుతాయని అభిప్రాయపడ్డారు.

ధాన్యం సేకరణ ముగిసిన వెంటనే రవాణా పరంగా ఎలాంటి రద్దీ లేదా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు, రోడ్లపై ఎక్కడ లారీలు కనిపించినా వాటిని వెంటనే ధాన్యం రవాణాకు ఉపయోగించుకునేలా పోలీస్, రవాణా శాఖలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వివరించారు. రైస్ మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియలో జరుగుతున్న ఆలస్యం వల్ల లారీలు రెండు రోజుల పాటు అక్కడే నిలిచిపోతున్నాయని, దీనివల్ల కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కొరత ఏర్పడుతోందని మండిపడ్డారు. గత పంట సీజన్లలో మిల్లుల వద్ద ఇలాంటి అన్‌లోడింగ్ సమస్యలు రాలేదని గుర్తుచేస్తూ, రైస్ మిల్లర్లు అదనపు హమాలీలను




నియమించుకుని ఎప్పటికప్పుడు లారీలను దించి వెనక్కి పంపాలని సూచించారు. గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద స్థానిక హమాలీలను ఎక్కువగా ఉపయోగించుకోవాలని, కేవలం బీహార్ వంటి ఇతర రాష్ట్రాల హమాలీలపైనే ఆధారపడటం వల్ల ఈ సమస్య తీవ్రమవుతోందని తెలిపారు. గ్రామాల్లో స్థానిక హమాలీలను సమకూర్చే బాధ్యతను ఐకేపీ ఇంచార్జ్‌లకే అప్పగిస్తున్నామని, జిల్లా అధికారులు దీనిపై నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. వారం రోజుల్లో దాదాపు 80 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని టార్గెట్ విధించారు.

భవిష్యత్తులో రాష్ట్ర మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో సన్న బియ్యం డిమాండ్‌కు సరిపడా సన్న రకం ధాన్యం పండించేలా రైతుల్లో వ్యవసాయ అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఇటీవల సిద్ధిపేటలో జరిగిన ఒక సమీక్షా సమావేశంలో ఆ జిల్లాకు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అవసరం కాగా, కేవలం 70 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి మాత్రమే వచ్చిందని, కరీంనగర్ జిల్లాలో అలాంటి కొరత వచ్చే పరిస్థితి రాకూడదని హెచ్చరించారు. రైస్ మిల్లులకు, లారీ అసోసియేషన్లకు ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని, అయితే ధాన్యం సేకరణలో రవాణా ఇబ్బందులు లేకుండా పోలీస్, రవాణా శాఖ అధికారులు, లారీ అసోసియేషన్ పూర్తి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఏఈవో నుండి మొదలుకుని మండల స్థాయిలో ఎంపీడీఓ, ఎమ్మార్వో, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, జిల్లా స్థాయిలో సివిల్ సప్లైస్, డీసీవో, మెప్మా, డీఆర్డీఏ, సహకార సంఘాలు, రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు ఒక టీమ్‌లా కలిసి పనిచేసినప్పుడే ఈ బృహత్తర ప్రక్రియ సజావుగా సాగుతుందని స్పష్టం చేశారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మానకొండూర్, హుస్నాబాద్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సహా వివిధ ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులు, రైస్ మిల్లర్లు, లారీ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ప్లాట్లు అమ్మొద్దు.. కొనొద్దు..!

- **కాలనీలో భూకబ్జాదారులకు రెవెన్యూ వార్నింగ్..!**

**దమ్మాయిగూడ, మే 18(ప్రజా క్షేత్రం):**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర సర్కిల్ పరిధిలోని దమ్మాయిగూడలో జర్నలిస్టులకు ప్రభుత్వం కేటాయించిన ప్లాట్ల విషయంలో రెవెన్యూ అధికారులు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. సర్వే నంబర్ 538లో ఉన్న జర్నలిస్టుల కాలనీలో ఎవరూ ప్లాట్లను అమ్మరాదని, కొనుగోలు చేయరాదని స్పష్టం చేస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. కీసర తహసీల్దార్ పి. యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో అధికారులు కాలనీలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన పట్టా భూములను విక్రయించడం, కొనుగోలు చేయడం చట్టవిరుద్ధమని బోర్డుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములపై ఎలాంటి లావాదేవీలు జరిపినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల కొంతమంది భూకబ్జాదారులు కాలనీలోని ఖాళీ ప్లాట్లపై కన్నేసి ఆక్రమణలకు యత్నిస్తున్నారన్న సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. జర్నలిస్టుల హక్కులను పరిరక్షించడంతో పాటు ప్లాట్ల రక్షణ కోసం ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన భూములను కాపాడేందుకు మరింత పటిష్ట చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.







# యువతే భవిష్యత్..

- క్రీడలతోనే ఆరోగ్య భారత్
- 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా వనపర్తిలో ఘనంగా యూత్ అండ్ స్పోర్ట్స్ వారోత్సవాలు

**వనపర్తి,మే 18 (ప్రజాక్షేత్రం):**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారుల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తోందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న యూత్ అండ్ స్పోర్ట్స్ వారోత్సవాల సందర్భంగా సోమవారం వనపర్తిలో నిర్వహించిన 2కే రన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

జిల్లా యువజన,క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ రన్‌ను అదనపు ఎస్పీ రాజేష్ మీనాతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. బాలుర జూనియర్ కళాశాల మైదానం నుంచి బస్‌డిపో మీదుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు రన్ కొనసాగింది.విద్యార్థులు, యువత,క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**క్రీడలు జీవితంలో భాగం కావాలి**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగమవ్వాలని సూచించారు.శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా క్రీడల ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందరూ ఫిట్‌నెస్‌ను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**బాక్సింగ్ స్పోర్ట్స్ క్యాంప్ ప్రారంభం**

అనంతరం జిల్లాలో బాక్సింగ్ స్పోర్ట్స్ క్యాంప్‌ను కలెక్టర్ ప్రారంభించారు.యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

**ఫిట్‌నెస్‌తో ఆరోగ్య రక్షణ ఏఎస్పీ**

అదనపు ఎస్పీ రాజేష్ మీనా మాట్లాడుతూ క్రీడలను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరకంగా దృఢంగా ఉండొచ్చన్నారు. ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న యూత్ అండ్ స్పోర్ట్స్ వారోత్సవాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**వారంంతా ప్రత్యేక కార్యక్రమాలు**

ఈ సందర్భంగా యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్, టూరిజానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, యూత్ పార్లమెంట్, స్వచ్ఛదనం-పచ్చదనం, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన యువతకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బాలాజీ నాయక్,వివిధ శాఖల అధికారులు,క్రీడాకారులు, విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## జీఓలున్నా దక్కని కొలువులు.. వీఆర్ఏ వారసుల ఆవేదన!

**మొయినాబాద్,మే 18 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో జీఓలు ఉన్నప్పటికీ ఉద్యోగ నియామక పత్రాలు అందకపోవడంతో 3,797 మంది వీఆర్ఏ (గ్రామ రెవెన్యూ సహాయకులు) వారసుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి.గత ప్రభుత్వ హయాంలో వీఆర్ఏల 80 రోజుల సుదీర్ఘ సమ్మె ఫలితంగా 2023 జూలైలో ప్రభుత్వం జీఓ నెం. 81, 85 లను విడుదల చేసింది. దీని ద్వారా మొత్తం 20,555 మంది వీఆర్ఏలలో 16,758 మందిని వివిధ ప్రభుత్వ శాఖల్లో సర్దుబాటు చేయగా, 61 ఏళ్లు దాటిన మిగిలిన 3,797 మంది వారసులకు మాత్రం మూడేళ్లుగా ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. త్వరలోనే ఉద్యోగం వస్తుందనే ఆశతో అన్నదమ్ముల మధ్య ఆస్తులు పంచుకుని, లక్షల రూపాయలు అప్పులు చేసి వాటాలు చెల్లించిన వీఆర్ఏ కుటుంబాలు ఇప్పుడు వడ్డీలు కట్టలేక తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురవుతున్నాయి. ఈ వేదన తట్టుకోలేక ఇప్పటివరకు 35 మంది వారసులు ఆత్మహత్యలు చేసుకోగా, 555 మందికి పైగా వృద్ధ వీఆర్ఏలు మరణించారు. బాధితుల్లో 60 శాతం మంది దళిత, బలహీన వర్గాల వారే ఉన్నారని, ప్రభుత్వం తమపై వివక్ష చూపడం తగదని జెఏసి నాయకులు ఐశ్వరయ్య, పటేల్, పాషా, గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో తామే రెవెన్యూ పనులన్నీ నిర్వహిస్తున్నామని, తమ నియామకం వల్ల ప్రభుత్వంపై ఎలాంటి అదనపు ఆర్థిక భారం పడదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, జీఓల ప్రకారం మిగిలిపోయిన 3,797 మందికి తక్షణమే అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# డీజిల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని రాస్తారోకో నిర్వహించిన వైయస్ఆర్సీపీ పూతలపట్టు నియోజకవర్గ శ్రేణులు

**తవణంపల్లి మే 18(ప్రజాక్షేత్రం):**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండలం కాణిపాకం క్రాస్ ఆర్చ్ దగ్గర నిర్వహించిన పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలంటూ డిమాండ్ చేస్తూ పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూతలపట్టు నియోజవర్గ పరిశీలకులుగా విచ్చేసిన బాబ్జాన్ పెంచిన పెట్రోల్ డీజిల్ గురించి వివరిస్తూ,పక్క రాష్ట్రాల్లోని తెలంగాణ కేరళ రాష్ట్రాల్లో మూడు రూపాయిలు వ్యత్యాసం ఉన్నట్లు, అదేవిధంగా తమిళనాడులో అయితే పది రూపాయల వ్యత్యాసం ఉన్నట్లు వివరించారు.పూతలపట్టు సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ ధరలపై 3 రూపాయల్లో రాష్ట్ర ప్రభుత్వం అటు కేంద్ర ప్రభుత్వాలు పెంచడంతో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు, ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో విడుదల చేసి ఇకపై డీజిల్ పెట్రోల్ ధరలు పెంచబోమని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దినం ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. ప్రజలకు మాట ఇచ్చి ఈరోజు నట్టేట ముంచే ప్రభుత్వమని తెలిపారు. డీజిల్ పై 6000 వేల కోట్లు పెట్రోల్ పై 3000 వేల కోట్లు అదనపు భారం ప్రజలకు పడుతుందని ఒక సంవత్సరానికి 339 కోట్ల భారం పడుతుందని సునీల్ కుమార్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఎటువంటి రేట్లు డీజిల్ పెట్రోల్ పై పెంచకపోవడం పట్ల ఈ దినం చూస్తే కూటమి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందని ప్రజలకు ఇప్పటికే అర్థమైందని సునీల్ కుమార్ తెలిపారు. సాక్షాత్తు ప్రధానమంత్రి మోడీ ప్రజలకు అన్ని విషయాల్లో పొదుపు చేయాలని చెబుతుంటే కోట ప్రభుత్వం చేస్తున్న ఇటువంటి దారుణాలను ప్రజలు ఇకపై క్షమించాలని కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని సునీల్ కుమార్ ఎద్దేవా చేశారు.ఈరోజు కూటమి ప్రభుత్వం నేతలు ఇవేవీ పట్టించుకోకుండా లోకేష్ పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు ఇతర రాష్ట్రాలకు ఫ్లైట్లలో తిరుగుతుంటే ప్రజలు ఇకపై ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరని సునీల్ కుమార్ తెలిపారు.పెంచిన ధరలను ఇకపై రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలని కోరుతూ, లేనియెడల చంద్రబాబు నాయుడుకు ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతాడని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. రాబోయే రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని పూతలపట్టు మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. తవణంపల్లి మండలం మెజిస్ట్రేట్ కు పెట్రోల్ డీజిల్ పై పెరిగిన రేట్లపట్ల వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పూతలపట్టు నియోజవర్గ 5 మండలాల నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ అబ్జర్వర్ బాబ్జాన్, రాష్ట్ర పాలయకరీ విభాగం అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా,5 మండలాల కన్వీనర్లు పాలేరు రామచంద్ర రెడ్డి,హరిరెడ్డి,బుజ్జి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,మనోహర్ రెడ్డి, తవణంపల్లి జడ్పిటిసి భారతి మధు కుమార్,సీనియర్ నాయకులు తలపలపల్లి బాబు రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి దొరబాబు,రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అమర్నాథ్,కాణిపాకం మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, చిగరపల్లి గణేష్ రెడ్డి,ఐరాల ఎంపీపీ మోహన్,వైస్ ఎంపీపీలు సురేష్,ప్రభాకర్ రెడ్డి,ప్రకాష్ రెడ్డి, తగ్గువారి పల్లి హేమచంద్ర,జైచంద్ర రెడ్డి రాజారత్నం రెడ్డి అరగొండ కిషోర్ రెడ్డి సుఖేష్ రెడ్డి సాయి రెడ్డి రాజేష్ రెడ్డి జిల్లా ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షులు అన్ను, ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజు,భాష్యం లోకేష్ చౌదరి,మండల బీసీ సెల్ అధ్యక్షులు మొగిలిశ్వర్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శులు మునేంద్ర సుబ్రహ్మణ్యం నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు రెడ్డప్ప నియోజవర్గం రైతు విభాగం అధ్యక్షులు పాలక్షి రెడ్డి నియోజవర్గం బూత్ కమిటీ అధ్యక్షులు మట్టపల్లి ప్రతాపరెడ్డి, పంచాయతీరాజ్ అధ్యక్షులు ఓబుల్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు రామచంద్ర,బంగారు పల్లి మండల రైతు విభాగం అధ్యక్షులు అరుణామల్ రెడ్డి యువజన విభాగం అధ్యక్షులు గజేంద్ర అభిషేక్ రెడ్డి బంగారు పల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజ్ వాణిజ్య విభాగం అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు జిల్లా మేధావుల విభాగం కార్యదర్శి నవీన్ రెడ్డి తగ్గువారిపల్లి జగదీష్ తవణంపల్లి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు హేమ,జిల్లా కార్యదర్శి కోదండ,ముబారక్ చిట్టిబాబు పరదేశి గోవర్ధనగిరి మంజు చక్రి తదితర నాయకులు పాల్గొన్నారు.





## కోచ్ గంభీర్ చేతిలో సూర్యకుమార్ భవితవ్యం?

- గువాహటిలో బీసీసీఐ సెలక్షన్ కమిటీ భేటీ!
- సూర్య కెప్టెన్సీపై చర్చ
- పంత్ టెస్ట్ వైస్ కెప్టెన్సీపైనా చర్చ
- సెకండ్ కీపర్ స్థానానికీ తీవ్ర పోటీ




**ప్రజా క్షేత్రం :**

భారత టీ20 కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ భవిష్యత్తుపై త్వరలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. గువాహటిలో మంగళవారం బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఇచ్చే సలహాలు చాలా కీలకం కానున్నాయని క్రీడా వర్గాల్లో చర్చ జరుగుతోంది. బోర్డు సెక్రటరీ దేవాజిత్ సైకియా కూడా ఈ చర్చలో పాల్గొనున్నారు. ఈ మధ్య సూర్యకుమార్ ఫామ్ ఆందోళన కలిగిస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2026లో కూడా ముంబై ఇండియన్స్ తరఫున అతడు సరిగ్గా ఆడడం లేదు. అందుకే అతని కెప్టెన్సీపై సెలక్టర్లు చర్చించనున్నట్లు సమాచారం. రాబోయే ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల కోసం కొత్త కెప్టెన్సీ ప్లాన్ గురించి మాట్లాడనున్నారని తెలుస్తోంది. సూర్య నాయకత్వంలో భారత్ టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత జరుగుతున్న మొదటి సమావేశం ఇదే.

**పంత్ స్థానంపైనా చర్చ?**

ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగే ఏకైక టెస్టు, వన్డే సిరీస్ కోసం ఈ భేటీలో టీమ్‌లను కూడా ఎంపిక చేయనున్నారు. ఈ క్రమంలో రిషబ్ పంత్ టెస్ట్ వైస్ కెప్టెన్సీపై కూడా చర్చ జరగనున్నట్లు సమాచారం. పంత్‌కు నాయకత్వ బాధ్యతలు అంతగా కలిసిరావడం లేదని బోర్డు భావిస్తున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. గత నవంబర్‌లో సౌతాఫ్రికాతో జరిగిన టెస్టులో అతని కెప్టెన్సీ వ్యూహాలు ఫెయిలైన విషయం తెలిసిందే. నాయకత్వ భారం వల్ల పంత్ తన సహజమైన బ్యాటింగ్‌ను కోల్పోతున్నాడని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే అతనిపై ఒత్తిడి తగ్గించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు వన్డే జట్టులో సెకండ్ కీపర్ స్థానం కోసం పంత్‌కు గట్టి పోటీ ఎదురవుతోంది. ధ్రువ్ జురెల్, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ రేసులో ఉన్నారు. దీంతో వన్డేల్లో పంత్ స్థానానికీ ముప్పు పొంచి ఉంది.

## అరుదైన కణితికి విజయవంతమైన చికిత్స

- క్యాన్సర్ ప్రమాదం ముంచుకొచ్చేలోపు కణితి తొలగింపు
- సైనిక్‌పురి ఆస్పత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం



**కాప్రా, మే 18(ప్రజా క్షేత్రం):**

దశాబ్ద కాలంగా భారీ పెల్విక్ కణితితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ యువకుడికి సైనిక్‌పురిలోని ప్యూర్ ఆర్థో ఆస్పత్రి వైద్యులు అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా చికిత్స అందించారు. 32 ఏళ్ల రోగి పెల్విక్ ప్రాంతంలో 20×30 సెం.మీ పరిమాణంలో పెరిగిన ఆస్టియోకాండ్రోమా కణితి కారణంగా నడవడం, కూర్చోవడం, సాధారణ పనులు చేయడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కణితి దశాబ్ద కాలంగా నెమ్మదిగా పెరుగుతూ వచ్చిందని, ఇటీవల అది ఎముక క్యాన్సర్‌గా మారే సూచనలు కనిపించడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందన్నారు. కణితి ఉన్న ప్రదేశం శరీరంలోని కీలక నరాలు, రక్తనాళాలకు సమీపంలో ఉండటంతో శస్త్రచికిత్స అత్యంత ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పలుచోట్ల వైద్యులు చికిత్సకు నిరాకరించినట్లు తెలిసింది. దీంతో రోగి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అనంతరం ఆర్థోపెడిక్ నిపుణుడు అభిలాష్ కుమార్‌ను సంప్రదించగా, వైద్య బృందం సీటీ స్కాన్, ఎంఆర్ఐ, బయాప్సీ సహా పలు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రత్యేక చికిత్సా ప్రణాళిక రూపొందించింది. కణితిని పూర్తిగా తొలగించకపోతే ప్రాణాపాయం ఏర్పడే అవకాశముందని వైద్యులు గుర్తించినట్లు సమాచారం. అభిలాష్ కుమార్ నేతృత్వంలో వైడ్ లోకల్ ఎక్సిషన్ విధానంలో గంటల పాటు సాగిన క్లిష్ట శస్త్రచికిత్స నిర్వహించి కణితిని పూర్తిగా తొలగించారు. ఈ ప్రక్రియలో ఉదయ్ శేఖర్ రెడ్డి, మనోజ్ పుదారి, సాయి కార్తికేయ బద్రి, సాయి కృష్ణ పాల్గొన్నారు. శస్త్రచికిత్స సమయంలో అధిక రక్తస్రావం, నరాల దెబ్బతినే ప్రమాదాలు ఉన్నప్పటికీ వైద్య బృందం అత్యంత జాగ్రత్తగా చికిత్స పూర్తి చేసినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. అనస్థీషియా, క్రిటికల్ కేర్ సేవలను లక్ష్మీకుమార్ జాస్తి బృందం నిర్వహించగా, శస్త్రచికిత్స అనంతరం ఐసీయూలో గౌతమ్ రెడ్డి పర్యవేక్షణలో రోగికి చికిత్స అందించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, క్రమంగా కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. అనంతరం శ్రీరామ్ ఆధ్వర్యంలో పునరావాస చికిత్స ప్రారంభించినట్లు పేర్కొన్నారు.రోగి తిరిగి సాధారణ జీవితం గడిపేలా ఫిజియోథెరపీ, ప్రత్యేక వైద్య పర్యవేక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అత్యంత క్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను తక్కువ ఖర్చుతో విజయవంతంగా నిర్వహించడం విశేషమని, వైద్యుల సేవలకు జీవితాంతం రుణపడి ఉంటామని రోగి కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు.



# గోదావరి వరదలు,ప్రకృతి విపత్తులపై అవగాహన సదస్సు నిర్వహణ

**బూర్గంపాడు మే 18 (ప్రజాక్షేత్రం):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ డి ఆర్ ఎఫ్ మరియు ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో గోదావరి వరదలు, ప్రకృతి విపత్తులపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరై మాట్లాడారు.వరదలు, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ప్రాణ,ఆస్తి నష్టాలను తగ్గించవచ్చని తెలిపారు. అనంతరం ఎన్ డి ఆర్ ఎఫ్ (NDRF),ఎస్ డి ఆర్ ఎఫ్ (SDRF) బృందాలు వరదల సమయంలో రక్షణ చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన భద్రతా నియమాలు,సహాయక చర్యలపై ప్రదర్శనలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జమాలరెడ్డి,ఏఈ చారి, బూర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు,మొరంపల్లి బంజర్ సర్పంచ్ బొర్రా సుభద్ర, పోలవరం సర్పంచ్ బొల్లి నిరోషా, కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ,పినపాక పంచాయితీ కార్యదర్శి విజయ్,ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.



## ఇంద్రపాలనగరం మాజీ ఎంపీపీ పూస బాల నరసింహను కలిసిన మాల సంఘం నాయకులు

**వలిగొండ మే 18(ప్రజాక్షేత్రం):** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మాల సంఘం నాయకులు రామన్నపేట మాజీ ఎంపీపీ పూస బాల నరసింహను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ లోని పలు సమస్యల గురించి వివరించారు. ముత్యాలమ్మ గుడి విస్తరణ పనులు, గుడి దగ్గరికి బాట, విద్యుత్ స్తంభాల ఏర్పాటు గురించి కోరారు.మాజీ ఎంపీపీ పూస బాల నరసింహ సానుకూలంగా స్పందించి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారని మాల సంఘం నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బందెల క్రిస్టఫర్,కోలుకులపల్లి చంద్రయ్య, మహేశ్వరం మల్లయ్య,భూతం భిక్షం,భాజ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి చెట్లను నరికిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి చేసిన రైతు లక్ష్మీపతి

**బంగారుపాలెం మే 18(ప్రజాక్షేత్రం):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం జికెవి ఊరు గ్రామానికి చెందిన రైతు ఆర్ మునిరత్నం కుమారుడు ఆర్ లక్ష్మీపతి కి సర్వేనెంబర్ 272 /1 నందు తనకు 42 సెంట్లు పట్టా పాస్ బుక్ కలదని, తాను ఇంటి దగ్గర లేని సమయంలో పై తెలిపిన పొలంలో 12 మామిడి చెట్లను తమ గ్రామానికి చెందిన విజయ్ కుమార్,సురేష్,త్యాగరాజు, మార్కొండయ్య,వినాయక అను ఐదు మంది కలిసి ఆదివారం రాత్రి నరికి వేసినట్లు దీనిపై పోలీసులు పై తెలిపిన వారిని పిలిపించి తమకు న్యాయం చేయాలని సోమవారం బంగారు పాల్యం



పోలీసులను కోరినట్లు లక్ష్మీపతి పత్రిక ముఖంగా తెలిపారు. ఇప్పటికీ వీరి నుండి తమకు ఆత్మరక్షణ లేకుండా పోతుందని తాము ఎస్టి కులమునకు చెందిన వారని తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.



### మొగిలిపాక గ్రామంలోవడ్లు కొనుగోలు చేసి

# రైతులను ఆదుకోండి

- **తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

**వలిగొండ మే18(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని మొగిలి పాక వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం మండల అధ్యక్షులు మొగిలిపాక గోపాల్ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి గ్రామ సర్పంచిజడిగే బుచ్చయ్య సందర్శించడం జరిగింది.వారు మాట్లాడుతూ మొగిలి పాక వడ్ల కొనుగోలు కేంద్రానికి రైతులు ధాన్యం తెచ్చి దాదాపు 40 రోజులు అయినది కాంటలు ప్రారంభించి 20 రోజులు అయినది అయినా ఇప్పటికీ కేవలం 30 శాతం ధాన్యమే కొనుగోలు చేయడమైనది ఇలాగే కొనసాగితే ఇంకా 40 రోజుల వరకు కూడా ధాన్యం పూర్తి కాదు రోజుకు ఒక్క లారీ మాత్రమే కేంద్రానికి వస్తుంది. అకాల వర్షాలు సంభవిస్తే రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది రైతులు పెట్టుబడి పెట్టి ఆరు నెలలు పంట పండిస్తే అమ్ముకోవడానికి మూడు నెలల సమయం పడుతుంది ఇది చాలా దుర్భరమైనటువంటి పరిస్థితి ఇలాంటి పరిస్థితులను ఎప్పుడు కూడా చూడలేదు.ఒక్క మొగిలి పాక కేంద్రమే కాదు మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వడ్లు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని చెప్పి కోరడమైనది.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జక్కా రాఘవరెడ్డి గుండెపోరి నర్సింహరైతులు మొగిలి పాక జాంగిర్ జరిగే శ్రీశైలం బొలుగుల కుమారు శ్యామల నరేష్ సరిసీమ లక్ష్మమ్మ పప్పు అనిత మొగిలిపాక దానయ్య వైల లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పర్సంటేజ్ ఇస్తేనే ఫైళ్ల కదలికలు...?

- **లేదంటే లేనిపోని కొర్రీలు.. సర్వర్ పని చేయదు...**
- **ప్రతి బిల్లుకు ఇంత రేటు ఫిక్స్...!**
- **ట్రెజరీ సిబ్బంది వసూళ్ల పర్వంపై ఆరోపణలు**
- **డీటీవో, ఎస్టీవోల్లో ఇదే తీరు**

నువ్వు ఎవరైతే నాకేంటి.... నా పర్సంటేజ్ నాకు ముట్ట చెప్పు... అప్పుడే నీ ఫైలు కదులుతాయి.. లేదు కూడదు అంటే.... సర్వర్ కూడా పనిచేయడం లేదు... మూడు రోజుల తర్వాత అప్పుడు చూద్దాం... ఇది జిల్లాలో ఉన్న ఖజానా శాఖ ఉద్యోగులు చెబుతున్న తీరు... ఖజానా శాఖ అధికారులు కొంతమంది బహిరంగంగానే ఇంత పర్సంటేజ్ ఇవ్వాలని చెబుతున్నారని కాంట్రాక్టర్స్ వాపోతున్నారు.

రాష్ట్రంలో ఖజానా శాఖ కార్యాలయాల్లో అవినీతి రోజురోజుకూ పెరిగిపోతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్థిక శాఖ నుంచి వచ్చే ప్రతి బిల్లు విడుదల కోసం ఈ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది యథేచ్ఛగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రతి బిల్లుకు పర్సంటేజీలు నిర్ణయించి మరీ కాసులు కొల్లగొడుతున్నారని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లు వాపోతున్నారు. రాష్ట్రంలోని చాలా డీటీవో (జిల్లా ట్రెజరీ కార్యాలయాలు), ఎస్టీవోలు (సబ్ ట్రెజరీ కార్యాలయాలు) అవినీతికి అడ్డాలుగా మారాయని, ఫిక్స్‌డ్ రేట్లు పెట్టి కొన్ని చోట్ల వసూలు చేస్తుంటే, మరికొన్ని చోట్ల బిల్లును బట్టి ఆమ్యామ్యాలు ఇవ్వాల్సిందేనని ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, సర్పంచ్‌లు చెబుతున్నారు. పర్సంటేజీల వారీగా ముట్టజెపితే సకాలంలో బిల్లులు మంజూరవుతాయని, లేదంటే కొర్రీలు పెడుతున్నారని, సర్వర్లు పనిచేయడం లేదు.. దరఖాస్తుల్లో తప్పులున్నాయంటూ ఫైల్స్ కదపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఐటీ తప్పించుకోవడానికీ ముడుపులు!**

ప్రభుత్వం నుంచి ఆర్థిక శాఖ ద్వారా వచ్చే ప్రతి రూపాయి ట్రెజరీల ద్వారానే చెల్లిస్తుంటారు. కాంట్రాక్టు పనులు, ఉద్యోగుల వేతనాలు, వారికి సంబంధించిన మెడికల్ బిల్లులు, రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లింపులు, గురుకులాలకు ఇచ్చే డైట్ చార్జీలు, అద్దె వాహనాలు, వివిధ కార్యాలయాలు, గ్రామపంచాయతీల బిల్లులు, నియోజకవర్గ అభివృద్ధి నిధులు.. ఇలా అన్ని రకాల బిల్లులను చెక్కుల రూపంలో బ్యాంకులకు పంపడం లేదంటే ఆయా బ్యాంకు అకౌంట్లలో వేయడం ట్రెజరీల ద్వారానే జరుగుతుంది. అయితే ఈ బిల్లుల విడుదల కోసం ట్రెజరీ కార్యాలయాల్లో పర్సంటేజీలు ముట్టజెప్పడం మామూలేనని, అయితే ఇటీవల కాలంలో ఈ అవినీతి పెచ్చుమీరుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. ఉద్యోగుల బిల్లులకు పది శాతం టోకుగా లేదంటే బిల్లును బట్టి ముట్టజెప్పాల్సి వస్తోందని, కనీసం పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నా ట్రెజరీ సిబ్బందిని ప్రసన్నం చేసుకోవాల్సిందేనని ఉద్యోగులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఈ బిల్లుల విడుదలకు తోడు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆదాయ పన్నుకు సంబంధించిన సహకారానికిగాను క్రమం తప్పకుండా ముడుపులివ్వాలని, అలా ఇస్తే వారు పన్ను కట్టే పని లేకుండా ఆడిట్ చేస్తారని చెబుతున్నారు.

**కొర్రీలు నమోదు చేయకుండానే.**

వాస్తవానికి ఏదైనా బిల్లును తిరస్కరించే సమయంలో ట్రెజరీ సిబ్బంది ఎందుకు తిరస్కరించారనే కారణాన్ని నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ డబ్బులు ముట్టకపోతే కారణాలేవీ నమోదు చేయకుండానే బిల్లులు తిరస్కరిస్తారని, లేదంటే కొర్రీలు వేసి ఫైల్ కదలకుండా చేస్తారని, విధిలేని పరిస్థితుల్లో వారు అడిగినంత సమర్పించుకోవాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. మరోవైపు ఈ బిల్లుల చెల్లింపుల కోసం పర్సంటేజీలు ఇచ్చేలా పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులే మధ్యవర్తిత్వం వహిస్తారని, కొన్ని చోట్ల ఉద్యోగ సంఘాల నేతలు సమన్వయం చేస్తుంటారని, డీటీవోలు, ఎస్టీవోలు ముందు జాగ్రత్తగా ఉద్యోగ సంఘాల నేతలు, పలు శాఖల ఉన్నతాధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తుంటారనే ఆరోపణలున్నా.. అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్ దృష్టి ఈ ట్రెజరీల మీద పడకపోవడం విమర్శలకు తావిస్తోంది.



నిజామాబాద్, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబ్నగర్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లా, సుప్రజరరి ఖజానా శాఖ కార్యాలయంలో ప్రతి పనికి సంబంధిత సెక్షన్‌లోనే డబ్బుల వసూలు జరుగుతోంది. ప్రతి సంవత్సరం మార్చి నెలలో ఉద్యోగుల ఆదాయ పన్ను వివరాలు సమర్పించడం కోసం ప్రతి ఉద్యోగి నుంచి రూ.500 ఎస్టీవోల ఆధ్వర్యంలోనే వసూలు చేస్తున్నారు. లక్ష రూపాయల వరకు ఉన్న మెడికల్ బిల్లులకు రూ.10 వేలు, దానికి లోపు ఉంటే రూ.5 వేలు తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. టీఎన్జీవో సంఘంలో నేతలుగా ఉన్న కొందరు ఉద్యోగులు సంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారు. డీటీవో కార్యాలయానికి ఈ నేతల ద్వారానే వెళ్లి డబ్బులు సమర్పించి పనులు చేయించుకుంటున్న పరిస్థితి. గ్రామ పంచాయతీ బిల్లులు సమర్పించే పంచాయతీరాజ్ ఉద్యోగులు కూడా ఇలా సమన్వయం చేస్తుంటారు. సకాలంలో బిల్లులు చేయించుకోకపోతే నిధులు వెనక్కు వెళ్లిపోతాయని చెప్పి మరీ రూ.10 వేలు, రూ.20 వేలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా ట్రెజరీ కార్యాలయాలు, సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో వసూళ్ల దందా యథేచ్ఛగా సాగుతోంది. ఉద్యోగుల మెడికల్ బిల్లులకు పది శాతం చొప్పున వసూలు చేస్తున్నారు. ఎవరైనా ఉద్యోగి మెడికల్ బిల్లు రూ.80 వేలు ప్రాసెస్ చేయాలంటే రూ.8 వేలు ఇచ్చుకోవాల్సిందే. లేని పక్షంలో బిల్లుల్లో ఆ వివరాలు లేవని, ఆన్‌లైన్‌లో సర్వర్ తీసుకోవడం లేదంటూ రోజుల తరబడి తిప్పడం పరిపాటి అయిపోయిందని ఉద్యోగులు వాపోతున్నారు. ఈ కార్యాలయాల్లో ప్రైవేటు వ్యక్తుల ద్వారా వసూళ్ల దందా సాగిస్తున్నారని తెలుస్తోంది. వచ్చిన ముడుపుల్లో సెక్షన్ల వారీగా పనిచేసే సిబ్బందితో పాటు అధికారులకు వాటాలు అందుతున్నాయని సమాచారం.ఆమ్యామ్యాలు ముట్టజెపితేనే బిల్లులు విడుదలవుతున్నాయని కొన్ని ట్రెజరీ కార్యాలయాల్లో ఫిక్స్‌డ్ రేట్లు.. మరి కొన్ని చోట్ల బిల్లును బట్టి కలెక్షన్ చేస్తున్నారని బాధితులు ఆ విధంగా చెబుతున్నారు.రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు రూ.20-30 వేలు.. మెడికల్ బిల్లులకు రూ.10 వేలు.. గ్రామ పంచాయతీ బిల్లులకు 2-10 శాతం వసూలు చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా ముట్టజెప్పాల్సిందే నని చాలాచోట్ల ప్రభుత్వ శాఖల సిబ్బంది మధ్యవర్తిత్వం.. ఉద్యోగ సంఘాల సమన్వయం చేస్తున్నరనే ఆరోపణలు కూడా ఉన్నాయి.



ఏం రవీందర్
సీనియర్ జర్నలిస్ట్
7901503777

## వలిగొండలో పట్టణంలో ఘనంగా యోగ దినోత్సవం

**వలిగొండ మే 18(ప్రజాక్షేత్రం):** భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం యువజన సేవలు మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం రోజున స్థానిక శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో 200 మంది యువజన సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులతో యోగా మరియు 2 కె.రన్నింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు స్థానిక ఎంపీడీవో రెడ్డి,ఎస్సైయుగంధర్ గౌడ్, ఎంఈఓ ఎస్ భాస్కర్, పాల్గొని యోగాసనాలు వేయడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ,క్రీడల లో పాల్గొని మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని యోగ వల్ల శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఒత్తిడి నుంచి రిలాక్స్ కావచ్చని అన్నారు.ఎం ఈ ఓ సుంకోజు భాస్కర్ మాట్లాడుతూ క్రీడలు యోగ,రన్నింగ్ పోటీలు నేటి యువతకు ప్రజలకు ఎంతో ఆరోగ్యాన్ని సమాజంలో మంచి పౌరులుగా మెలగడానికి ఉపయోగపడతాయని, సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్ జి.స్వామిరాజు,యోగ టీచర్ కే.శ్రీనివాస్,హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ (వెంకటరమణ కిరాణం)ప్రధాన కార్యదర్శి పబ్బుస్వామి,సూరారం మధు,పోలెపాక రాజు,గ్రామ పంచాయతీ సిబ్బంది,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



## నేడు వనపర్తి నియోజకవర్గం బారాస సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం

- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో కీలక భేటీ**
- **ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకుడు మెట్టుకాడి శ్రీనివాస్**

**వనపర్తి,మే 18 (ప్రజాక్షేత్రం):** బారాస పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించి కీలక సన్నాహక సమావేశం నేడు నిర్వహించనున్నట్లు బారాసా జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తెలిపారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం ఉదయం 9.30 గంటలకు వనపర్తి జిల్లా రాజపేటలోని బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరగనుందని, రాష్ట్ర నాయకుడు మెట్టుకాడి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని



సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు ,కార్యాచరణపై సమావేశంలో చర్చించనున్నారని, అలాగే బూత్ కమిటీ సభ్యులకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంపై కూడా సమగ్రంగా సమీక్ష జరగుతుందని, ఈ సమావేశానికి పట్టణాలు, మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని వాకిటి శ్రీధర్ కోరారు.



## అస్తానే ఖాద్రీయ బగ్దాల్ ఊర్సే షరీఫ్ లో హాజరైన బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖిజర్ యాఫై

- **ఆశీర్వదించి ఘనంగా సత్కరించిన డా మొహమ్మద్ ఇద్రీస్ ఖాద్రి**

**జహిరాబాద్ మే 18 (ప్రజాక్షేత్రం):** ఎన్నో వందల సంవత్సరాల క్రితం వారి ప్రాణాలను సైతం లెక్కచేయ్యకుండా మంచి సమాజాన్ని నిర్మించాలనే తపనతో భక్తి మార్గాన్ని ఎన్నుకొని వారి జీవితాలను త్యాగాలు చేసిన ఘనత అస్తానే ఖాద్రియ బగ్దాల్ షరీఫ్ కె దక్కిందని బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖిజర్ యాఫై అన్నారు. ఆదివారం రాత్రి బీదర్ జిల్లాలోని బాగ్దాల్ గ్రామంలో గల అస్తానే ఖాద్రియ బాగ్దాల్ షరీఫ్ 469 వ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని దర్గా సజ్జదే నశిన్,జహెరె నిగ్రని డా మొహమ్మద్ ఇద్రిస్ ఆహేమద్ ఖాద్రి ఆహ్వానం మేరకు ఖిజర్ యాఫై హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం వారితో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి గజమాలతో సత్కరించిగా డా ఇద్రిస్ ఖాద్రి ఖిజర్ యాఫై కు శాలువాకప్పి మెమెంటోతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దర్గాకు ఉన్న నేపథ్యం,చరిత్రను వివరిస్తూ మనం సన్మార్గంలో నడిచి కులామతాలకు అతితంగా ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో శేఖపూర్ గ్రామ సర్పంచ్ మొహమ్మద్ చేష్మొద్దీన్, ఆరిఫ్ అలీ,హమీద్ రహేమని, సదర్ ఇసాక్ మియా,కోద్వల్ షేక్ ఆహేమద్, మసుల్దార్ గౌసోద్దీన్, ఖలేద్ ముసవాలె,సద్దాం కుసంగి, ఇస్మాయిల్ బిలాల్ పుర్, మొహమ్మద్ సైఫ్,ఖాజా పటేల్, సిరాజ్ బిలాల్ పుర్,మక్సూద్ ఖాన్,రహిమోద్దీన్ టేలర్,గుల్బర్గా వాలే తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి పెట్టాలి:ఎస్పీ

**మద్దూర్,మే 18 (ప్రజాక్షేత్రం):** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు సోమవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే బాధ్యతల పక్షాన నిలిచి న్యాయం చేయాలని అన్నారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు



చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.



## ప్రజా పాలనలోనే సొంతింటి కల

- ఎమ్మెల్యే జిఎంఆర్

**మహబూబ్ నగర్ జిల్లా,మే 18 (ప్రజాక్షేత్రం):**

ప్రజా పాలనలోనే పేదలకు సొంతింటికలలు నెరవేరుతున్నాయని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలోని ఇంది రమ్మ ఇండ్లు ఇచ్చామని తెలిపారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇచ్చిన ఇండ్లు తప్ప గత పాలకులు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదని తెలిపారు.ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీర్వాదంతో ప్రతి ఒక్క పేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పూరిగుడిసెల్లో కాలం వెళ్లదీసిన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో ఇప్పుడు ఇండ్లు నిర్మించుకోవడంతో కుటుంబ సభ్యులు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంతింటి కల నెరవేరిందంటూ మాకు ఇల్లు మంజూరు చేసిన దేవర కద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు లబ్ధిదారులు కృతజ్ఞ తలు తెలియజేశారు.ప్రజా పాలనలో ప్రతి పేద కుటుంబం ఆత్మగౌ రవంతో బ్రతికేలా సొంత ఇల్లు ఇచ్చి ఎలాంటి పైరవీలకు తావు లేకుండా లబ్ధిదారుల అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేయడం ప్రజాపాలనకు నిదర్శనం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు,మండల యువజన కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను వేధిస్తున్న ఎమ్మార్వో సురేందర్‌పై ఆగ్రహం

**శంకర్ పల్లి మే 18(ప్రజాక్షేత్రం):**

ప్రొద్దుటూరు మండల ఎంఆర్వో సురేందర్ రైతులను గత రెండేళ్లుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతు సంఘాలు ఆరోపించాయి. డబ్బులు లేకుండా పనులు చేయడం లేదని, ప్రజలతో దురుసుగా మాట్లాడుతున్నారని విమర్శించాయి. కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన ఫైళ్లను కూడా కారణం చెప్పకుండా తిరస్కరిస్తున్నారని తెలిపారు. గొల్ల బద్రయ్య భూమి మ్యూటేషన్ ఇప్పటివరకు చేయలేదని, ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. వెంటనే ఎంఆర్వోను బదిలీ చేయాలని కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మెల్యేలు స్పందించాలని డిమాండ్ చేశారు. అలాగే బెల్లంకొండ సురేష్ మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో చెరువులో ఇల్లు నిర్మాణం చేపడుతున్నారనే ఆరోపణలపై ఇరిగేషన్ అధికారులు విచారణ జరపాలని కోరారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కూడా ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు.

## బగ్గు మంటున్న భానుడి ప్రతాపం.

- గత 15 రోజులుగా అధిక మౌతున్న ఉష్ణోగ్రతలు,
- నిర్మానుషంగా మారుతున్న రహదారులు.
- ఊపందుకున్న శీతల పానీయాల విక్రయాలు,

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 18(ప్రజాక్షేత్రం):**

ఎండలు రోజురోజుకు మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు, భానుడి ప్రతాపానికి ప్రస్తుతం ఎండలు దంచి కొడుతున్నాయని, ప్రజలు ఆందోళన చెందుతున్నారు, ఎండలు ఎక్కువ కావడంతో సీజర్ వ్యాపారులు వారి దందాలు ఎక్కువ కావడంతో వేసవి తాపాన్ని తగ్గించుకోవడానికి శీతల పానీయాలు, కొబ్బరి బోండాలు సేవిస్తున్నారు. ఈ సంవత్సరం ఎండలు అధికంగానే ఉంటాయని వస్తున్న వార్తల నేపథ్యంలో ప్రజలు భయపడుతున్నారు, షాద్ నగర్, ఆమనగల్, కడ్తాల్, శంషాబాద్, నాగర్ గూడ, చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్, షాబాద్ పట్టణాలలో ఉదయం రాత్రి వేళల్లో కొద్ది చల్లగా ఉంటున్నా మధ్యాహ్నం మాత్రం ఎండలు సుర్రు మంటున్నాయి, ప్రస్తుతం ఎండలు 45 డిగ్రీలు దాటిపోయి ఉదయం 10 గంటలు దాటితే చాలు ఎండ వేడి తట్టుకోలేని పరిస్థితి దాపురించింది. మధ్యాహ్నం సమయంలో ప్రధాన రహదారులు నిర్మానుషంగా మారుతున్నాయి, వేసవి తాపానికి కొబ్బరి బోండాలు 50 నుండి 60 రూపాయలకు విక్రయిస్తున్నారు, అదేవిధంగా పండ్లు పుచ్చకాయలు ఎండా వేడిమికి ధరలు జోరు అందుకుంటున్నాయి.

**భానుడి ప్రతాపం.**

సూర్యుడి భగభగ లకు ప్రజలు ఇళ్ల నుంచి రోడ్డుపైకి రాలేకపోతున్నారు,సోమవారం షాబాద్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు మండుతున్న ఎండలకు ప్రజలు ఇళ్లలోని ఉండడంతో రోడ్లు నిర్మానుషంగా మారాయి. మరింత ఎండలు ముదిరే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో ఘోరం

- బర్త్‌డే పార్టీలో యువకుడి అనుమానాస్పద మృతి.
- స్విమ్మింగ్ పూల్‌లో శవమై తేలిన సాయి
- వీకెండ్ దావత్‌లో ఊహించని విషాదం
- తల్లిదండ్రులు రాకముందే శవాన్ని తరలించిన పోలీసులు.
- బంధువుల తీవ్ర ఆగ్రహం, అనుమానాలు!

**మొయినాబాద్,మే 18(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ ఫామ్‌హౌస్ కల్చర్ మరో యువకుడి ప్రాణాన్ని బలితీసుకుంది.సరదాగా స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుందామని వచ్చిన ఓ వివాహిత యువకుడు స్విమ్మింగ్ పూల్‌లో శవమై తేలడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ మజీద్‌బండా ప్రాంతానికి చెందిన సాయి (28) యాక్సిస్ బ్యాంక్‌లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి తన స్నేహితులతో కలిసి మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ పరిధిలోని 'వ్యాస్ ఫామ్‌హౌస్'లో ఏర్పాటు చేసిన వీకెండ్ బర్త్‌డే పార్టీకి హాజరయ్యాడు. రాత్రంతా స్నేహితులతో కలిసి వేడుకల్లో మునిగి తేలిన సాయి, తెల్లవారేసరికి స్విమ్మింగ్ పూల్‌లో శవంగా మారాడు.సోమవారం ఉదయం పూల్‌లో మృతదేహం తేలుతుండటాన్ని గమనించిన ఫామ్‌హౌస్ వాచ్‌మెన్ వెంటనే నిర్వాహకులకు,పోలీసులకు సమాచారం అందించాడు.

**హత్యనా? ప్రమాదమా?..**

**దర్యాప్తులో పోలీసులు**

ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.అయితే మృతుడి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకోకముందే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి బాడీని తరలించడంపై బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కనీసం కడసారి చూపు కూడా దక్కకుండా ఎందుకు తరలించారని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. సాయి మృతిపై తమకు తీవ్ర అనుమానాలు ఉన్నాయని,దీని వెనుక ఏదైనా కుట్ర ఉందేమో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు.



కాగా మృతుడికి భార్య,ఏడాది బాబు ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు,పోస్టుమార్టం నివేదిక వస్తేనే అసలు నిజాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

## మొక్కజొన్న రైతుల ఆవేదన

- లారీలు,గన్ని బ్యాగుల కొరత వెంటనే తీర్చాలి
- సిపిఐ డిమాండ్

**వనపర్తి,మే18(ప్రజాక్షేత్రం):**

వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లారీలు,గన్ని బ్యాగుల కొరతను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.శ్రీరామ్ సోమవారం మార్కెట్ యార్డును సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.

**నెలరోజులైనా తరలింపుల్లేవు**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని తెలిపారు. కొంత సరుకు తూకం వేసి నెలరోజులు గడిచినా లారీలు అందుబాటులో లేక తరలింపులు జరగలేదన్నారు. దీంతో రైతులు తమ ధాన్యం వద్ద రాత్రింబవళ్లు కావలి కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**గన్ని బ్యాగుల కోసం రైతులపై భారం**

మార్కెట్లో పెద్ద మొత్తంలో మొక్కజొన్న నిల్వ ఉండగా గన్ని బ్యాగుల కొరతతో కాంటాలు వేయడం లేదని తెలిపారు. ఖాళీ సంచులు రైతులే తెచ్చుకుంటేనే తూకం వేస్తామని అధికారులు చెబుతున్నారని రైతులు వాపోయారన్నారు. గణపురం మండలం అప్పారెడ్డిపల్లి రైతుల నుంచి 1100 ఖాళీ సంచుల కోసం రూ.33 వేల వరకు వసూలు చేశారని ఆరోపించారు.

వరి, వేరుశనగ రైతులకు ఉచితంగా సంచులు ఇస్తూ మొక్కజొన్న రైతుల వద్ద డబ్బులు వసూలు చేయడం అన్యాయమని ప్రశ్నించారు. వసూలు చేసిన మొత్తాన్ని వెంటనే తిరిగి చెల్లించి, అవసరమైనన్ని ఖాళీ సంచులను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

**మద్దతు ధరకు పూర్తి కొనుగోలు చేయాలి**

మొక్కజొన్నకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400 ఉన్నప్పటికీ, కొద్దిపాటి సరుకే ఆ ధరకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని రైతులు రూ.1700కే ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుల మొత్తం సరుకును ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు.

**సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన**

రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ధర్నాలు చేపడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గణపురం ,గోపాల్పేట,వనపర్తి మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.



## చిన్నారులు బాల్యంలోనే సంస్కారం,దేశభక్తి అలవర్చుకోవాలి

- మంబాపూర్ లో విజయవంతంగా ముగిసిన సమ్మర్ క్యాంపు
- స్వామి వివేకానంద ఆశయాలను బాల్య దశ నుంచే అలవర్చుకోవాలి
- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,శ్రీ రామకృష్ణ సేవా సమితి గౌరవ అధ్యక్షులు గాజుల బస్వరాజ్

**పెద్దేముల్,మే 18 (ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి, తాండూర్ వారి ఆధ్వర్యంలో 15రోజులపాటు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ (బాల వికాస కేంద్రం) ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,శ్రీ రామకృష్ణ సేవా సమితి గౌరవ అధ్యక్షులు గాజుల బస్వరాజ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు.ఈ సందర్భంగా గాజుల బస్వరాజ్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.నేటి సమాజంలో చిన్నారులు మొబైల్ ఫోన్లకు బానిసలై చదవడం, రాయడం,ఆటల పట్ల ఆసక్తి కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.స్వామి వివేకానంద ఆశయాలను బాల్య దశ నుంచే అలవర్చుకుని దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని, దేశభక్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మంబాపూర్ గ్రామ సర్పంచ్ యాలటి భార్గవి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాలు ,సంస్కారం,క్రమశిక్షణ పెంపొందించడంలో ఇలాంటి బాల వికాస కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.గ్రామంలో జరిగే ప్రతి మంచి కార్యక్రమానికి తమ వంతు సహకారం అందిస్తామని,ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమ కన్వీనర్ కెవిఎం వెంకట్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ విజయవంతానికి సహకరించిన ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, మ్యాథ్స్‌తో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ, ప్రేరణాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో 50 మంది విద్యార్థులకు పుస్తకాలను బహుమతులుగా అందజేశారు.అలాగే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. క్యాంప్‌లో వాలంటీర్లుగా సేవలందించిన సంతోష్,పద్మ, ప్రసన్నలను ఘనంగా సత్కరించారు. క్యాంప్‌లో పాల్గొన్న చిన్నారులు శ్లోకాలు,సూక్తులు,పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.తమ అనుభవాలను పంచుకుంటూ క్యాంప్ తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోహిద్,మాజీ ఎంపీటీసీ యాలటి శ్రీనివాస్,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వీరప్ప,శ్రీ శారద విద్యా మందిర్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి,క్యాంప్ వాలంటీర్లు పద్మ,ప్రసన్న,విద్యార్థులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఇటుక బట్టిలో విషాదం కార్మికుడు మృతి

- నిద్రలోనే ప్రాణాలు కోల్పోయిన కార్మికుడు

**కుత్బుల్లాపూర్,మే 18 (ప్రజాక్షేత్రం):**

రోజంతా కష్టపడి కుటుంబాన్ని పోషించే కార్మికుడికి పనిస్థలమే ప్రాణాంతకంగా మారిన ఘటన దుండిగల్ ఇటుక బట్టీల్లో చోటుచేసుకుంది.మహారాష్ట్ర నుంచి వలస వచ్చి రెండు దశాబ్దాలుగా ఇటుక బట్టీల్లో చెమటోడ్చిన వాగ్మారి గుణాజీ (51) ప్రాణం క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యానికి బలైంది.

కూలీల భద్రతపై యజమానుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది.కార్మికులు ఎక్కడ నిద్రిస్తారు? పనులు ఎలా జరుగుతున్నాయి? భద్రతా ప్రమాణాలు అమలులో ఉన్నాయా ?అనే అంశాల్లో యాజమాన్యం పూర్తిగా విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

స్థానికుల కథనం ప్రకారం పని ముగించుకుని ఇటుక బట్టీల మధ్యలోనే నిద్రిస్తున్న గుణాజీపై ఉదయం క్రేన్ వెళ్లడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం తర్వాత డ్రైవర్ పరారవ్వడం ఘటన తీవ్రతను మరింత పెంచింది. 20 సంవత్సరాలుగా ఒకే యజమాని వద్ద పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న గుణాజీ మరణంతో భార్య,ఏడుగురు పిల్లలు అనాథలయ్యారు.ఇంతటి విషాదంలోనూ యజమాని స్పందించకపోవడంపై కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీల్లో కార్మికుల భద్రత, వసతి,పని పరిస్థితులపై అధికార యంత్రాంగం ఇప్పటికైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కూలీల ప్రాణాలు ఇలానే నిర్లక్ష్యానికి బలవుతుంటే బాధ్యత ఎవరిది?అనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పి.సతీష్ తెలిపారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టామం

- బొదిగెలి శ్రీనివాస్
- ధన్వాడ చెరువులో ఒండ్రు మట్టి పేరుతో భారీ దోపిడి!

**నారాయణ పేట జిల్లా మే 18 (ప్రజాక్షేత్రం):**

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ మాట్లాడుతూ నారాయణ పేట జిల్లా లో ప్రభుత్వ అధికారులు అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా పని చేస్తున్నారని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ మండిపడ్డారు.సోమవారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లా లో ప్రజా సమస్యలు గాలికొదిలేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ సంపదను లూటీ చేసే పనిలో ఉన్నారని, ఒక పక్క ఒండ్రు మట్టి మరో పక్క ఇసుక పేరుతో ప్రభుత్వ సంపదను దోపిడి చేస్తుంటే అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో మునిగిపోయారని ఆరోపించారు. ప్రజా సమస్యలు,నియోజకవర్గ అభివృద్ధి పేరుతో ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో పత్తా లేకుండా పోయారని



ఇదేనా ప్రజా పాలనా అంటూ ప్రశ్నించారు. మక్తల్ మండలంలో ఒండ్రు మట్టి టిప్పర్ ఢీ కొని వ్యక్తి మరణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక మంత్రి బాధ్యత వహించాలన్నారు.ముఖ్యమంత్రి సొంత జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల అవినీతి,అక్రమాలకు వ్యతిరేకంగా త్వరలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు బీఎస్పీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

# ప్రజాక్షేత్రం" కథనంతో కదిలిన మిషన్ భగీరథ అధికారులు

- ప్రజాక్షేత్రం దినపత్రికలో "మిషన్ భగీరథ త్రాగునీటిని కాలువల క్యూరింగ్ వాడుతారా? అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు
- పెద్దకానల వద్ద స్కవర్ వాల్‌ను పరిశీలించిన మిషన్ భగీరథ అధికారులు
- సర్పంచ్ డివై నర్సింహులు, ఉపసర్పంచ్ డివై ప్రసాద్ లతో కలిసి తనిఖీ
- త్రాగునీటి దుర్వినియోగం పునరావృతం కాకుండా చర్యలు

**పెద్దేముల్,మే 18 (ప్రజాక్షేత్రం):**

మిషన్ భగీరథ త్రాగునీటిని ఇరిగేషన్ కాలువల క్యూరింగ్ కు వాడుతారా? అనే శీర్షికతో "ప్రజాక్షేత్రం"లో ప్రచురితమైన కథనంపై మిషన్ భగీరథ ఉన్నతాధికారులు స్పందించారు. సోమవారం పెద్దేముల్ గ్రామ శివారులోని పెద్దకానల వద్ద ఉన్న మిషన్ భగీరథ స్కవర్ వాల్‌ను మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఏఈ రామకృష్ణ,సూపర్ వైజర్ శ్రీనివాస్,పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై నర్సింహులు,ఉపసర్పంచ్ డివై ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు.ఇటీవల పెద్దేముల్ గ్రామ శివారులోని పెద్ద ఖానల వద్ద ఉన్న మిషన్ భగీరథ స్కవర్ వాల్‌కు కొంతమంది అక్రమంగా ఓ పెద్ద పైప్ ను అమర్చి ఆ పైప్ ద్వారా త్రాగునీటిని కాలువల క్యూరింగ్ పనులకు వినియోగిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మిషన్ భగీరథ అధికారులు ఘటన స్థలాన్ని సోమవారం పరిశీలించి పరిస్థితిని ఆరా తీశారు.

ఈ సందర్భంగా మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఏఈ రామకృష్ణ మాట్లాడుతూమిషన్ భగీరథ త్రాగునీటిని ఇతర అవసరాలకు అక్రమంగా వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇప్పటికే స్కవర్ వాల్‌కు అమర్చిన పైపును తొలగించినట్లు పేర్కొన్నారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ మరింత బలోపేతం చేస్తామని వెల్లడించారు.అక్రమంగా స్కవర్ వాల్ కు పైప్ ను అమర్చిన వ్యక్తులను పిలిపించి మరోమారు ఇలాంటి పనులు చేయరాదని, ఎవరైనా మిషన్ భగీరథ త్రాగునీటిని




అక్రమంగా వాడితే వారిపైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్కవర్ వాల్ కు అమర్చిన పైపును ఇప్పటికే తీసివేయగా మిగతా పైపులను కూడా అక్కడి నుండి వెంటనే తీసివేయాలని ఏఈ రామకృష్ణ వారికి హెచ్చరించారు.ఈ సందర్భంగా పెద్దేముల్ గ్రామ సర్పంచ్ డివై నర్సింహులు, ఉపసర్పంచ్ డివై ప్రసాద్ లు మాట్లాడుతూ సోమవారం నాడు "మిషన్ భగీరథ త్రాగునీటిని ఇరిగేషన్ కాలువల క్యూరింగ్ కు వాడుతారా? అనే శీర్షికతో "ప్రజాక్షేత్రం"లో దినపత్రిక ప్రచురితం అయిన కథనానికి మిషన్ భగీరథ ఉన్నతాధికారులు, పెద్దేముల్ మండల మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ ఏఈ రామకృష్ణ,సూపర్ వైజర్ శ్రీనివాస్ లు వెంటనే స్పందించి పెద్దేముల్ గ్రామ శివారులో ఉన్న స్కవర్ వాల్ ను పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవడం చాలా సంతోషకరమన్నారు. పెద్దేముల్ మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలకు ఎండాకాలం దృష్ట్యా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా ప్రజలకు నిరంతరంగా అందేలా మిషన్ భగీరథ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



# కొత్తగూడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రారంభం

- కరపత్రం ఆవిష్కరించిన మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్

**కొత్తగూడ,మే 18(ప్రజాక్షేత్రం):**

కొత్తగూడ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి లక్ష్మన్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో [ప్రస్తుత విద్యా సంవత్సరం] విద్యా సంవత్సరానికి గానూ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్ మరియు కరపత్రాన్ని (పాంప్లేట్) మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లెల రణధీర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఎంతో మేలు చేకూరుస్తాయని కొనియాడారు.కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు,అధునాతన వసతులు,ప్రయోగశాలలు (ల్యాబ్స్) మరియు గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.

**కరపత్రం ఆవిష్కరణ విశేషాలు**

ఉచిత విద్య ఉపాధి అవకాశాలు: పేద, మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ఉపయోగించుకుని ఉన్నత చదువులు చదవాలని రణధీర్ పిలుపునిచ్చారు. కోర్సుల వివరాలు: కళాశాలలో అందుబాటులో ఉన్న సాంప్రదాయ కోర్సులతో పాటు, ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉన్న కంప్యూటర్ సైన్స్ మరియు ఇతర స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల వివరాలను కరపత్రంలో పొందుపరిచారు.ఆన్‌లైన్ అడ్మిషన్లు అర్హులైన విద్యార్థులందరూ గడువులోగా ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్లు నమోదు చేసుకోవాలని కళాశాల యాజమాన్యం సూచించింది. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు అందుతాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్,బి లక్ష్మన్ నాయక్,అధ్యాపక బృందం,స్థానిక నాయకులు,విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ కోసం మారథాన్,యోగా నిర్వహణ

**ఆత్మకూరు,మే 18(ప్రజాక్షేత్రం):**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యకరమైన, ఉత్సాహభరితమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ఆత్మకూరులో మారథాన్ పరుగు, యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం,మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మారథాన్ పరుగు జాతర మైదానం వద్ద ప్రారంభమై మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీదుగా ఆత్మకూరు మున్సిపాలిటీ వరకు కొనసాగింది.అనంతరం మున్సిపాలిటీ కార్యాలయంలో యోగా కార్యక్రమం నిర్వహించారు.యువత, విద్యార్థులు,క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీరామ్‌రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఆత్మకూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ జయన్న,మండల యూత్ వాలీబాల్ కోచ్,క్రికెట్ క్రీడాకారులు, బాలబాలికలు,యోగా మాస్టర్లు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# చిన్నపత్రికలు, డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు పెంచాలి

- సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ కు టీబ్ల్యూజేఎఫ్ వినతి

**వికారాబాద్ జిల్లా బ్యూరో,మే 18 (ప్రజా-క్షేత్రం):**

రాష్ట్రవ్యాప్తంగా చిన్న పత్రికలకు ప్రింటింగ్ ఎడిషన్ల వారీగా అక్రిడిటేషన్ కార్డులు పెంచాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే డెస్క్ జర్నలిస్టులకు ప్రింటింగ్ ఎడిషన్లతోపాటు జిల్లా కేంద్రాల్లో కూడా అక్రిడిటేషన్లు కేటాయించాలని సూచించింది. అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ఈ మేరకు సోమవారం హైదరాబాద్లో 'రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ జి ముకుందరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇండ్లస్థలాలు,అక్రిడిటేషన్ల హెల్త్ కార్డులపై సుదీర్ఘంగా చర్చించారు. చిన్న పత్రికలకు సంబంధించి ఉమ్మడి జిల్లాల వారీగా పబ్లికేషన్ కేంద్రాల్లో నియోజకవర్గానికి రెండు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని సూచించారు. ఈవిషయమై జర్నలిస్టు సంఘాలతో జరిగిన సమావేశంలో రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పూర్తి వివరాలతో కూడిన వినతిపత్రం సమర్పించినట్టు గుర్తు చేశారు.ఈ మేరకు చిన్నపత్రికలకు సహకరించాలని సూచించారు. అలాగే అక్రిడిటేషన్ల జీవోలను సవరించి చిన్నపత్రికలకు అక్రిడిటేషన్లు జారీచేయాలని విజ్ఞప్తి చేశారు.ఇదిలావుండగా డెస్క్ జర్నలిస్టులకు సంబంధించి అదనంగా కార్డులు ఇవ్వాలని కోరారు.ప్రింటింగ్ కేంద్రాలతోపాటు జిల్లాల కేంద్రాల్లో పనిచేసే డెస్క్ జర్నలిస్టులకూ అక్రిడిటేషన్ కార్డులు కేటాయించాలని స్పెషల్ కమిషనరు విన్నవించారు.ఈ మేరకు డెస్క్ జర్నలిస్టుల విధులు, వారు ఎక్కడెక్కడి నుంచి బాధ్యతలు నిర్వర్తిస్తారో ఆయన దృష్టికి తెచ్చారు.అలాగే రాష్ట్ర స్థాయి,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ సమావేశాలకు కార్మిక శాఖ గుర్తించి,ఇచ్చిన ఆదేశాల ప్రకారం యాక్టింగ్ ప్రెసిడెంట్ పి రాంచందర్, ప్రధానకార్యదర్శి బి. బసవపున్నయ్య నేతృత్వంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)నే కోర్టు తీర్పు వచ్చేవరకు ప్రత్యేక ఆహ్వానితులుగా పిలవాలని కోరారు .ఈ మేరకు సమస్యల పరిష్కారానికి స్పెషల్ కమిషనర్ హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య,ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ,బి. రాజశేఖర్,కార్యదర్శులు ఈ చంద్రశేఖర్,గంద్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు





# వడ్ల కొనుగోలులో జాప్యం ఎందుకు?

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- కొడంగల్ లోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులతో కలిసి ధర్నా

**వికారాబాద్ జిల్లా బ్యూరో,మే 18 (ప్రజాక్షేత్రం):**

వడ్లు కొనుగోలులో జాప్యం ఎందుకని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రైతుల తరపున ప్రభుత్వాని ప్రశ్నించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలతో కలిసి కొడంగల్ నియోజక వర్గం దౌల్తాబాద్ మండలం వద్ద కొనుగోలు కేంద్రం వద్ద ధర్నా నిర్వహించి రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధ్యానని సరిపడ గణి భ్యాగులు ఇవ్వకపోవడం,పూర్తిగా ఎండిన ధాన్యం కల్లాలలోనే ఉండడంతో అక్కడకడ అకాల వర్షంతో దాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు కల్పించి,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని,ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గింజను కొనుగోలు చేయాని,తూకములో ఎటువంటి దోపిడీ జరగకుండా కొనుగోలు చేసి మద్దతు ధరతో కలిపి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో రైతులు మరియు మాజీ జడ్పిటిసిలు,మాజీ ఎంపిపిలు, సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరి.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 18(ప్రజాక్షేత్ర):**



రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 నుంచి 15 ఏళ్ల ఆడపిల్లలందరికి, చిన్న పిల్లలకు వచ్చే ప్రాణాంతకర వ్యాధుల నుంచి రక్షించుకోవడానికి హెచ్ పీవీ వ్యాక్సిన్, వేయించడం వల్ల గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షించు కోవచ్చని చందన్ వెల్లి డాక్టర్ ప్రణీత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వ్యాక్సిన్ చందన్ వెల్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటుందని చందన్ వెల్లి, దాని మారుమూల గ్రామాల 14 నుంచి 15 సంవత్సరాల ఆడపిల్లలు అందరికీ ఈ వ్యాక్సిన్ వేయించుకోవచ్చని పేర్కొన్నారు.



# పెరుమాండ్ల సురేష్ ను శాలువతో సత్కరించిన ప్రిన్సిపాల్, మున్సిపల్ చైర్మన్

**ఆమనగల్, మే 19(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఆమనగల్ డిగ్రీ కళాశాల డెవలప్మెంట్ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుతూ.. ఆమనగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి చేసిన నిరంతర కృషి మరియు అడ్మిషన్ దోస్త్ డ్రైవ్ క్యాంపనింగ్ కు మొదటినుంచి కళాశాల కోసం తనవంతుగా చేసిన విస్తృత ప్రచారానికి గుర్తింపుగా కళాశాల బృందం ప్రత్యేకంగా వారి సేవలను గుర్తించి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ ని శాలువతో సత్కరించి అభినందించిన ఆమనగల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి మరియు ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్ డా,, పత్య నాయక్ ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కౌన్సిలర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి

- ప్రారంభమైన ఐకెపి వివోఏల సమ్మె
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

**చెవెళ్ళ మే 18(ప్రజాక్షేత్రం):**

వివోఏల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రారంభమైన వివోఏల సమ్మె ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, ఐకెపి వివోఏ మండల సలహాదారులు చంద్రశేఖర్ మాట్లాడుతూ వివోఏల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక దఫాలుగా వివిధ రూపాలలో సమస్యలను విన్నవించామని అయినా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. వివోఏ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వివోఏలకు అనేక హామీలు ఇచ్చిందని ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు పూర్తయిన నేటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదని అన్నారు ప్రభుత్వం వెంటనే కనీస వేతనం 26 వేలు నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వివో ఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రమాద బీమా కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐకెపి వివో ఏ సంఘం చేవెళ్ల మండల అధ్యక్షురాలు కవిత ప్రధాన కార్యదర్శి ఆలూరు ప్రమీల, కోశాధికారి జ్యోతి వివో ఏ లు శంకర్ సుజాత ప్రేమలత అమృత నిర్మల సల్మా అస్రా బేగం లలిత స్వప్న హేమలత కవిత లలిత సుశీల తదితరులు పాల్గొన్నారు.



# పోతంగల్ మండల నూతన ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరించిన సందీప్

**నిజామాబాద్ పోతంగల్ మే 18(ప్రజాక్షేత్రం):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం గత ఎమ్మార్వో విష్ణు స్థానంలో సోమవారం రోజున నూతన ఎమ్మార్వో గా సందీప్ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా పోతంగల్ మండల ప్రెస్ క్లబ్ కమిటీ ఎమ్మార్వో సందీప్ గారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అర్జున్ , ఉపాధ్యక్షుడు గంధపు దత్తు, యాదవరావు ,లక్ష్మణ్ ,సురేష్ ,అజారుద్దీన్, శ్రీకాంత్, జన సంరక్షణ డి ఈ ఓ మల్లేష్ ,బాబు ,తదితరులు పాల్గొన్నారు



# 35 సంవత్సరాలనుండి సల్బత్తాపూర్ గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్య

- పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు.
- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బీవీహెచ్ పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు.

**వికారాబాద్ బ్యూరో 18(ప్రజాక్షేత్రం):**






సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామంలో సుమారుగా 35 సంవత్సరాలనుండి, దీర్ఘ కాలిక మంచి నీటి (త్రాగే నీటి) సమస్య ఉందని, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారికి వినతి పత్రం అందజేయ్యడం జరిగింది. గత 35 సంవత్సరాలనుండి ఎంత మంది ఎమ్మెల్యేలు, వచ్చిన కలెక్టర్ లు, వచ్చిన సర్పంచ్ లు జడ్పీటీసీ లు, ఎంపీపీ లు, వచ్చిన కూడా మా గ్రామంలో మంచి నీటి సమస్య పరిష్కారం కావడం లేదని కావలి నర్సిములు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇట్టి వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జడ్పీ సీఈఓ సుధీర్, ఈ సమస్యపై వెంటనే విచారణ జరిపి రిపోర్ట్ ఇవ్వాలని ఇంట్రా (ఈ ఈ,)ఎక్స్ క్యూటీవ్ ఇంజనీర్ కి చెప్పి తప్పకుండ సమస్య పరిష్కరించే విధంగా చూడాలని, రిపోర్ట్ పంపించేలా, ఏ డబ్ల్యూ ఈ బంట్వారం దీరజ్ కి, ఇంట్రా ఈఈ రవి కుమార్, ఫోన్ ద్వారా సమాచారం అందించి, వాట్సాప్ ద్వారా వినతి పత్రం పంపడం జరిగింది. అతి త్వరలో మంచినీటి సమస్య తీరుతుందని పైప్ లైన్ కోసం ఎస్టిమెంట్ వేసి, తిరిగి జిల్లా కలెక్టర్ కి రిపోర్ట్ పంపాలని ఆదేశించడం జరిగింది.

# ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లిన సన్‌రైజర్స్... చెపాక్ లో సీఎస్కే జట్టుకు చెక్

- చెన్నైపై 5 వికెట్ల తేడాతో సన్‌రైజర్స్ ఘన విజయం
- ఈ విజయంతో అధికారికంగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించిన ఎస్ఆర్ హెచ్
- ఇషాన్ కిషన్ (70), క్లాసెన్ (47) అద్భుత ఇన్నింగ్స్‌లతో జట్టుకు విజయం
- ఓటమితో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్ అవకాశాలు క్లిష్టతరం
- పాయింట్ల పట్టికలో 16 పాయింట్లతో మూడో స్థానానికి చేరిన హైదరాబాద్
- నేటి మ్యాచ్ ఫలితంతో గుజరాత్ టైటాన్స్ ప్లేఆఫ్స్ బెర్తు కూడా ఖరారు

**చెన్నై, (ప్రజాక్షేత్రం):**

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అద్భుత ప్రదర్శనతో ప్లేఆఫ్స్ బెర్త్‌ను అధికారికంగా ఖరారు చేసుకుంది. సోమవారం నాడు చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్‌ల అద్భుత బ్యాటింగ్‌తో ఆరెంజ్ ఆర్మీ మరో ఓవర్ మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. ఈ ఓటమితో చెన్నై ప్లేఆఫ్స్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. మరోవైపు, నేటి మ్యాచ్ ఫలితంతో గుజరాత్ టైటాన్స్ కూడా ప్లేఆఫ్ బెర్తును ఖరారు చేసుకోవడం విశేషం.

181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ట్రావిస్ హెడ్ (6), అభిషేక్ శర్మ (26) త్వరగా వెనుదిరిగారు. అయితే, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 70; 7 ఫోర్లు, 3 సిక్సర్లు), హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 47; 6 ఫోర్లు, 2 సిక్సర్లు) భారీ షాట్లతో చెలరేగారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 75 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను చెన్నై నుంచి లాగేసుకున్నారు. చివర్లో నితీశ్ రెడ్డి (11), సలీల్ అరోరా (10*) తమ వంతు పరుగులు చేయడంతో సన్‌రైజర్స్ 19 ఓవర్లలోనే విజయాన్ని అందుకుంది.

అంతకుముందు, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న చెన్నై సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 180 పరుగుల గౌరవప్రదమైన స్కోరు సాధించింది. డెవాల్డ్ బ్రెవిస్ (27 బంతుల్లో 44), కార్తీక్ శర్మ (19 బంతుల్లో 32) రాణించగా, ఆరంభంలో సంజూ శాంసన్ (13 బంతుల్లో 27) మెరుపులు మెరిపించాడు.



అయితే, సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (4 ఓవర్లలో 28 పరుగులిచ్చి 3 వికెట్లు) తన అద్భుత బౌలింగ్‌తో చెన్నైని కట్టడి చేశాడు. అతనికి షకీబ్ హుస్సేన్ (2 వికెట్లు) చక్కటి సహకారం అందించాడు.

**గుజరాత్ కూడా..!**

ఈ గెలుపుతో సన్‌రైజర్స్ 13 మ్యాచ్‌ల్లో 8 విజయాలు సాధించి, 16 పాయింట్లతో పట్టికలో మూడో స్థానానికి చేరింది. తద్వారా ప్లే ఆఫ్ బెర్తును ఖాయం చేసుకుంది. అదే సమయంలో, 13 మ్యాచ్ లలో 8 విజయాలతో ఉన్న గుజరాత్ టైటాన్స్ బెర్తు కూడా ఖరారైంది.

మరోవైపు, ఈ ఓటమితో చెన్నై ప్రయాణం కష్టాల్లో పడింది. 13మ్యాచ్‌ల్లో 6విజయాలతో 12పాయింట్లు మాత్రమే సాధించి ఆరో స్థానంలో నిలిచింది. తమ చివరి లీగ్ మ్యాచ్‌లో గెలవడంతో పాటు, పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీ జట్ల ఫలితాలపై కూడా ఆధారపడాల్సిన క్లిష్టపరిస్థితిలో సీఎస్కే చిక్కుకుంది.

# నిరాశగా ఉంది.. కానీ ఆశ చావలేదు: పంజాబ్ కోచ్ హోప్స్

- వరుసగా ఆరో ఓటమిని మూటగట్టుకున్న పంజాబ్
- ఓడినా ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉన్నాయన్న కోచ్
- బ్యాటింగ్, బౌలింగే దెబ్బతీసిందని ఆవేదన
- జట్టు పుంజుకుంటుందని ఆశాభావం

**ప్రజాక్షేత్రం:**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో వరుసగా ఆరో ఓటమి పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) ప్లేఆఫ్స్ అవకాశాలను సంక్లిష్టంగా మార్చింది. ఆదివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి తర్వాత పంజాబ్ ఫాస్ట్ బౌలింగ్ కోచ్ జేమ్స్ హోప్స్ స్పందించాడు. ఈ ఓటమి నిరాశపరిచిందని, అయినా ప్లేఆఫ్స్ ఆశలు ఇంకా మిగిలే ఉన్నాయని అన్నాడు.

ధర్మశాలలో జరిగిన ఈ మ్యాచ్‌లో 223 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ 23 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఈ ఓటమిపై హోప్స్ మాట్లాడుతూ "నిజాయతీగా చెప్పాలంటే ఇది చాలా నిరాశపరిచింది. మేం ఇప్పుడు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించే ప్రమాదంలో ఉన్నాం. అయినా మాకు ఇంకా ఆశ ఉంది. కొన్ని విభాగాలను మెరుగుపరుచుకుని పుంజుకోవాలి" అని అన్నాడు.

మ్యాచ్ గురించి విశ్లేషిస్తూ "బౌలింగ్‌లో, బ్యాటింగ్‌లో మేం ఎప్పుడూ వెనుకబడే ఉన్నాం. పవర్‌ప్లేలో బాగానే నియంత్రించినా, ఆ తర్వాత ఆర్సీబీ బ్యాటర్లు భారీ ఓవర్లతో పైచేయి సాధించారు. ఛేజింగ్‌లోనూ కీలక సమయాల్లో వికెట్లు కోల్పోయాం" అని హోప్స్ వివరించాడు. ఈ విజయంతో ఆర్సీబీ 18 పాయింట్లతో ప్లేఆఫ్స్‌లో తమ స్థానాన్ని ఖాయం చేసుకుంది. మరోవైపు, 13 మ్యాచుల్లో 13 పాయింట్లతో ఉన్న పంజాబ్, తమ చివరి మ్యాచ్‌లో గెలవడంతో పాటు ఇతర జట్ల ఫలితాలు కూడా అనుకూలంగా వస్తేనే ప్లేఆఫ్స్ ఆశలు నిలుపుకుంటుంది. "మాకు వారం రోజులు సమయం ఉంది. మిగతా మ్యాచ్‌ల ఫలితాలు మాకు అనుకూలిస్తాయని ఆశిస్తున్నాం. జట్టులో తిరిగి నమ్మకాన్ని నింపి, సానుకూలంగా ముందుకు సాగాలి" అని హోప్స్ పేర్కొన్నాడు.

# అప్పులిచ్చిన వారినే అడ్డు తొలగింపు

- అప్పులిచ్చిన వారినే అంతం చేయాలన్న పథకం
- మొయినాబాద్‌లో జంట హత్యలు
- ఇద్దరు మహిళల హత్య.. మరో ఆరుగురిని చంపేందుకు కుట్ర.

**మొయినాబాద్, మే 18(ప్రజాక్షేత్రం):**

అప్పులిచ్చిన వారినే హత్య చేసి అప్పు భారాన్ని తప్పించుకోవాలన్న దారుణ కుట్ర రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో వెలుగుచూసింది. ఇద్దరు మహిళలను పిలిచి హత్య చేసిన నిందితులు, మరో ఆరుగురినీ ఇదే తరహాలో అంతం చేసేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. వారు సమయానికి అక్కడికి వెళ్లకపోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన అబేదాబేగం, మహబూబాబీతో పాటు మరో ఆరుగురు మహిళలు కరీమాబేగం, రెహమాన్, నయీంకు డబ్బులు అప్పుగా ఇచ్చారు. అప్పు తిరిగి ఇస్తామని నమ్మించిన నిందితులు, ఒక్కొక్కరిని వేర్వేరు సమయాల్లో మొయినాబాద్ మండలం తొల్కట్ట సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలోని ఇంటికి రప్పించినట్లు తెలిసింది. మొదట మహబూబాబీని అక్కడికి తీసుకెళ్లిన నిందితులు గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం వ్యవసాయ క్షేత్రంలోనే గొయ్యి తవ్వి మృతదేహాన్ని పూడ్చిపెట్టినట్లు వెల్లడైంది. కొన్ని రోజుల తర్వాత అబేదాబేగంను కూడా అదే విధంగా ఇంటికి పిలిపించి హత్య చేసినట్లు విచారణలో బయటపడింది. ఆమె మృతదేహాన్ని కూడా అదే ప్రదేశంలో పాతిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరు మహిళలు కనిపించకుండా పోవడంతో మిగిలిన మహిళలకు అనుమానం వచ్చింది. పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితుల కదలికలను పరిశీలించారు. అనంతరం తొల్కట్ట సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో తవ్వకాలు చేపట్టగా మొదట మహబూబాబీ అస్థిపంజరం బయటపడింది. తర్వాత అబేదాబేగం మృతదేహాన్ని వెలికితీశారు. ఈ పరిణామాలతో నిందితులను అదుపులోకి తీసుకుని కఠినంగా విచారించగా, అప్పులిచ్చిన మరో ఆరుగురినీ కూడా ఇదే విధంగా పిలిపించి హత్య చేయాలని పథకం వేసినట్లు ఒప్పుకున్నారని పోలీసులు వెల్లడించారు. డబ్బుల ఒత్తిడి పెరగడంతో అప్పు ఇచ్చిన వారినే అడ్డు తొలగించాలన్న ఉద్దేశంతో ఈ దారుణాలకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ఒక్కొక్కరిని ఒంటరిగా పిలిపించి హత్య చేయాలని నిందితులు పక్కా ప్రణాళిక రూపొందించుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఘటనపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# పోతుగల్ గ్రామంలో నూతన అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం.

- అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన పోతుగల్ గ్రామ సర్పంచ్ పామెననరసింహులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 18(ప్రజాక్షేత్రం):**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో సోమవారం నూతన అండర్ డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ పామేన, నరసింహులు, ఉప సర్పంచ్ నేరెట్ల సావిత్రి, మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద నూతన అండర్ డ్రైనేజీ పనులను వారి ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్, పోతుగల్ గ్రామ కార్యదర్శి అశోక్, గ్రామ పెద్దలు రాజు గౌడ్, కావలి శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ కేతావత్ రవీందర్ నాయక్, గోపాల్ రెడ్డి, నేరెట్ల నరేందర్, జబల్పూర్ సురేష్, గ్రామ పాలక వర్గం సభ్యులు, కుమ్మరి చంద్రశేఖర్, పలుగుట్ట వదరాజా, మూడవత్ గోపాల్ , నాగర్ కుంట రవి, నజీమా ముస్తఫా, యువకులు ఒగ్గు నరేష్, షాబాద్ మల్లేష్, ఒగ్గు సుభాష్, పోతుగల్ గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బండి సంజయ్ ని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

- మంత్రి పదవిలో ఉంటే కేసును తప్పదోవ పట్టించే ప్రమాదం ఉంది
- సిపిఐ జాతీయ సమితి సభ్యులు జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య డిమాండ్

**చేవెళ్ల మే 18(ప్రజాక్షేత్రం):**



సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సిపిఐ పార్టీ చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గం ఇన్చార్జి కె రామస్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ని 14 రోజులు రిమాండ్ కాకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే తగిన శిక్షను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని మంత్రి పదవిలో ఉంటే కేసును తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని తెలిపారు. బేటి పడావో బేటి బచావో అనే నినాదానికి బండి సంజయ్ కి అర్థం తెలుసా అని ప్రశ్నించారు. అత్యాచారానికి గురైన అమ్మాయి ఫినాయిల్ తో సూసైడ్ చేసుకోవాలని అనుకుంటే బండి సంజయ్ ఫినాయిల్ రుచిఎలా ఉంది అనటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రభులింగం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ ఎన్ ఎఫ్ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ కౌన్సిల్ సభ్యులు పాపయ్య, పెంటయ్య, బండఎలీషా, సాయిలు, పోచయ్య, మల్లేష్, వినోద, లలిత, మీనాక్షి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/25/A2394